సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి ఎస్ఎస్‌డీ టోకెన్లు లేకుండా గురువారం సాయంత్రానికి క్యూలైన్లలో వచ్చిన భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లోని 20 కంపార్ట్‌మెంట్లలో వేచిఉన్నారు. వీరికి దాదాపు పది గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుందని తితిదే తెలిపింది. రూ.300 ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు కలిగిన భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లోని నాలుగు కంపార్ట్‌మెంట్లలో వేచిఉన్నారు. వీరికి మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 64,447 మంది దర్శించుకోగా రూ.3.38 కోట్ల హుండీ కానుకలు లభించాయి.



ఆకట్టుకున్న రష్యన్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మన సంస్కృతి, సంప్రదాయమైన పంచెకట్టుతో రష్యన్లు శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. సంప్రదాయ దుస్తులతో పది మంది రష్యా భక్తులు గురువారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చారు. ఆలయం తరపున వారికి దర్శన ఏర్పాట్లు చేయించారు. మగవారు పంచెకట్టులో, మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో దర్శనానికి రావడం స్వదేశీ భక్తులను ఆకట్టుకుంది. ఆలయంలోని శిల్పకళకు రష్యన్లు మంత్రముగ్ధులయ్యారు.

క్రీడా వికాసం దిశగా..!

ఐదేళ్లు అసంపూర్తిగా కేవీకే నిర్మాణాలు | ◆ కూటమి రాకతో పనుల్లో కదలిక





చంద్రగిరిలో అసంపూర్తిగా కేవీకే

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే:

గ్రామీణ యువతకు చదువుతోపాటు క్రీడలను దరిచేర్చే లక్ష్యంతో తలపెట్టిన క్రీడా వికాస కేంద్రాల (కేవీకే) నిర్మాణాల్లో మళ్లీ కదలిక మొదలైంది. 2014-19లో అప్పటి తెదేపా ప్రభుత్వం వాటిని మంజూరు చేసి అవసరమైన నిధులు కేటాయించింది. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఐదేళ్లలో ఒక్కటీ అందుబాటులోకి తేకపోగా ఉన్నవాటినీ వదిలేసింది.

ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలకుగాను మూడు క్రీడా వికాస కేంద్రాలు (కేవీకే) మంజూరయ్యాయి. రూ.2.10 కోట్ల నిధులతో ఇండోర్ స్టేడియం, 200 మీ. రన్నింగ్ ట్రాక్, మైదానం, యోగా, జిమ్ కేంద్రాల ఏర్పాటుతోపాటు ఆదాయం వచ్చేలా వాణిజ్య దుకాణాల నిర్మాణం తలపెట్టారు.

■ **శ్రీకాళహస్తి:** పట్టణంలోని కేవీకేలో మరమ్మతులకు గురైన వాటిని ఇటీవల బాగుచేయించారు. ఇండోర్ మైదానంలో ఉడెన్ కోర్టు అందుబాటులో తెచ్చారు. కమర్షియల్ దుకాణాల నుంచి రూ.3వేల చొప్పున నెలనెలా అద్దె, డిపాజిట్ల రూపంలో రూ.1.80 లక్షలు వసూలు చేశారు. పర్యవేక్షకుడు (సెక్యూరిటీ) లేకపోవడంతో మందుబాబులు, ఆకతాయిలు అద్దాలు, తలపులు ధ్వంసం చేస్తున్నారు.

■ **సత్యవేడు :** పట్టణానికి కి.మీ. దూరంలో కేవీకేను నిర్మించారు. తమిళనాడు, ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉండటం, అక్కడి యువతకు క్రీడలపై అవగాహన లోపం కారణంగా నిరుపయోగంగా ఉంది. ఇటీవల బాధ్యతలు చేపట్టిన శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎండీ గిరీష ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కేవీకేలో ఆటలాడించేలా త్వరలో ఆదేశాలు జారీ చేయనున్నట్లు సమాచారం.

■ **చంద్రగిరి :** పట్టణంలో 2018లో రూ.2 కోట్లతో కేవీకే నిర్మాణం చేపట్టారు. ఏడాదిలో రూ.67 లక్షల వరకు ఖర్చుచేసి 45% పనులు పూర్తి చేశారు. తర్వాత అధికారంలో వచ్చిన వైకాపా పనులను గాలికి వదిలేసింది. ఇటీవల ఇంజినీరింగ్ అధికారులు పూర్తి చేయాల్సిన పనులకు అంచనాలను వేసి నివేదిక అందించారు. త్వరలో పనులు పూర్తి చేసి అందుబాటులో తీసుకొచ్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.

■ **సూళ్లూరుపేట:** పునర్విభజనలో భాగంగా నెల్లూరు జిల్లా పరిధిలోని సూళ్లూరుపేట నియోజకవర్గం తిరుపతి పరిధిలోకి వచ్చింది. సూళ్లూరుపేట పట్టణంలో కేవీకే నిర్మాణం పునాదుల దశలోనే నిలిచిపోయింది.

వినియోగంలోకి తీసుకొస్తాం

జిల్లాలో అసంపూర్తిగా ఉన్న కేవీకేలపై ప్రత్యేక దృష్టి సారించాం. శాప్ ఛైర్మన్ ఆదేశాల మేరకు అన్ని కేంద్రాలు వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతాం.

– సయ్యద్ సాహెబ్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి

అత్యవసర వైద్యం..

సరిపడక





రుయాలోని పలు విభాగాలు గురువారం రోగులతో కిటకిటలాడాయి. అత్యవసర విభాగంలో ఒకే పడకపై ఇద్దరేసి రోగులు చికిత్స పొందుతూ కనిపించారు. బెడ్ ఖాళీగా లేకపోవడంతో కొందరు వీల్‌ఛైర్‌లోనే చికిత్స పొందారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు పర్యటన నేపథ్యంలో ఆస్పత్రి ఆవరణ శుభ్రం చేయించి దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లించారు. రక్త పరీక్షల విభాగంలో నిరుపయోగ సామగ్రితో అపరిశుభ్రత నెలకొంది.

- ఈనాడు, తిరుపతి

వారధి నిర్మించే సారథి లేక..!



● తనపల్లి వద్ద కూలిన వంతెన నిర్మాణానికి రూ.14.30 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. అలాగే తిరుచానూరు నుంచి పూడి వెళ్లే మార్గంలోని వంతెన కోసం రూ.16.15 కోట్లు ఖర్చవుతుందని వైకాపా హయాంలో ప్రభుత్వానికి పంపించినా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోలేదు.

● పాపానాయుడుపేట నుంచి గుడిమల్లం వెళ్లే వంతెనపై నిత్యం భక్తుల రాకపోకలు సాగుతుంటాయి. దీన్ని నిర్మించేందుకు రూ.26.50 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసి నాడు ప్రభుత్వానికి నివేదించినా ఫలితం లేదు.

● శ్రీకాళహస్తి–పిచ్చాటూరు రహదారి నుంచి ఎగువ పూడి వరకు ఉన్న కాజ్‌వే దెబ్బతింది. దీన్ని రూ.4 కోట్లతో నిర్మించాలని భావించినా నాటి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొంది.



చెత్తతో తిరుచానూరు-పాడిపేట తాత్కాలిక వంతెన కింది భాగం

ఈనాడు-తిరుపతి: తుపాను ప్రభావంతో మూడేళ్ల కిందట స్వర్ణముఖి నదిపై వంతెనలు కొట్టుకుపోయాయి. నిత్యం ప్రజల రాకపోకలు సాగిస్తుండే వీటిని శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరించకుండా తాత్కాలిక పనులతో నాటి వైకాపా ప్రభుత్వం సరిపెట్టింది. ఆర్‌అండ్‌బీ అధికారులు దెబ్బతిన్న వంతెనలను నిర్మించేందుకు నాటి ప్రభుత్వానికి నివేదించినా పట్టించుకోలేదు. దీంతో

ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతిపాదించిన పనులు: 33
వీటి విలువ: రూ.166.53 కోట్లు

ప్రమాదకరంగా వంతెనలు
శాశ్వత పనులు చేపట్టాలని ప్రజల వినతి

తాత్కాలిక వంతెనలు ఇప్పుడు ప్రమాదభరితంగా మారాయి. మళ్లీ అదే తరహా తుపాను వస్తే ఇవి పూర్తిగా కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. కూటమి ప్రభుత్వం దీనిపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపినా..

రహదారులకు శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు సుమారు రూ.166.53 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసి నాడు ప్రభుత్వానికి నివేదించారు. అప్పటి ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు స్థానికులు కొత్త ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం శాశ్వత పనులు చేపట్టేందుకు నిధులు కేటాయిస్తే రానున్న రోజుల్లో వంతెనల నిర్మాణం పూర్తయ్యేందుకు ఆస్కారం ఉంది. తద్వారా ప్రజల రాకపోకలకు ఎటువంటి ఆటంకం ఉండదు.



రామచంద్రాపురం మార్గంలో వంతెన దుస్థితి

జారుతోన్న ఇసుక..

2021లో భారీ వర్షానికి స్వర్ణముఖి పరివాహక ప్రాంతంలో కల్వర్టులు, వంతెనలు తెగిపోయాయి. నాడు స్థానికులు, అధికార యంత్రాంగం కలిసి తాత్కాలిక పనులు చేపట్టారు. స్వర్ణముఖి కాలువపైన సిమెంటు పైపుల మధ్యన ఇసుక బస్తాలు వేశారు. దానిపై బీటీ రహదారిని నిర్మించారు. మొదట్లో బాగానే ఉన్నా తర్వాత బస్తాల నుంచి ఇసుక కిందకు జారి ప్రమాదకరంగా మారుతోంది.



డీఆర్‌వోగా నరసింహులు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)గా జి.నరసింహులును నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీఆర్వో కె.పెంచల కిషోర్‌ను అమరావతిలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఈయన స్థానంలో తూర్పు గోదావరి డీఆర్వో నరసింహులును నియమించింది. కలెక్టరేట్‌లో ప్రొటోకాల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్‌నాయుడు చీరాల ఆర్డీవోగా, వీసీఐసీ డిప్యూటీ కలెక్టర్ కేపీ నరసింహులును ఆదోని ఆర్డీవోగా, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్‌ను తిరుపతి ఆర్డీవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

డీఈవోగా కేవీఎన్ కుమార్



తిరుపతి (బైరాగిపట్టెడ) : జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా కేవీఎన్ కుమార్ నియమితులయ్యారు. ఇప్పటివరకు డీఈవోగా పనిచేసిన శేఖర్‌ను పూర్వ స్థానమైన కార్వేటినగరంలోని డైట్ కళాశాల ప్రిన్సిపల్‌గా కొనసాగిస్తోంది. ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఉన్న కోట వెంకట నాగేంద్ర కుమార్‌ను మదనపల్లె ఉప విద్యాధికారిగా నియమిస్తూ తిరుపతి జిల్లాకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారిగా రావడం ఆనందంగా ఉందని నూతన డీఈవో కేవీఎన్ కుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

అధినేత ఆదేశించినా..

ఆగని అక్రమ రవాణా

విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు



ఏర్పేడు మండలం కొత్తవీరాపురం సమీపంలో ఇసుక తవ్వుతున్న హిటాచీ

ఈనాడు- తిరుపతి:

సొంత అవసరాలకు ట్రాక్టర్లు, ఎద్దుల బండి ద్వారా ఇసుకను ఎక్కడైనా తవ్వుకోవచ్చు. దీని ముసుగులో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. ముఖ్యంగా ఇసుక తవ్వకాల్లో నేతలు, అధికారులు జోక్యం చేసుకుంటే ఉపేక్షించేది లేదని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినా.. ఏర్పేడు మండలంలో ఇసుకాసురుల తీరు మారడం లేదు. ప్రభుత్వ ఆదేశాలతో మాకు పనేంటి అనే తీరుగా వ్యవహరిస్తున్నారు. కొందరు వ్యక్తులు కొత్తవీరాపురం సమీపంలోని నదిలో హిటాచీతో ఇసుక తవ్వి పెద్దఎత్తున నిల్వ చేస్తుండగా మరో పొక్లెయిన్ ట్రాక్టర్లకు నింపుతోంది. ఈ తంతు వారం రోజులుగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

కావాలంటే డబ్బు చెల్లించాల్సిందే

ప్రజలందరికీ ఇసుక అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టింది. అయితే దీన్ని కొందరు అక్రమార్కులు అనుకూలంగా మార్చుకుని సిరులు ఆర్జిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కొత్తవీరాపురం సమీపంలో సొంత కూలీలతో ట్రాక్టర్‌కు అవసరమైన ఇసుక తవ్వుకుంటే రూ.700, అక్కడ అందుబాటులో ఉన్న పొక్లెయిన్‌తో ట్రాక్టర్‌కి ఇసుక పోస్తే రూ.వెయ్యి చొప్పున వసూలు చేస్తుండటంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

సొంత అవసరాల కోసం ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తవ్వకాలు చేపట్టాలి. ఇసుక వ్యాపారం చేస్తూ నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవు.

– భార్గవి, తహసీల్దార్, ఏర్పేడు

ఓపీల్లో ఒకే రోజులో వైద్యం అందించాలి

◆ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు
◆ రుయాలో ఆకస్మిక తనిఖీలు



రోజువారీ రిపోర్టులు ఇవ్వకపోవడంపై రేడియాలజీ విభాగాధిపతిని ప్రశ్నిస్తున్న సీఎస్

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: 'రుయా రేడియాలజీ విభాగంలో ఏడుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు.. ముగ్గురు అసోసియేట్లు ఉన్నా సీటీ, ఎంఆర్ఐ, ఎక్స్‌రే రిపోర్టులు మరుసటి రోజు ఇస్తున్నారు.. ఎనిమిది జనరల్ మెడిసిన్ విభాగాలకు ఒకే యూనిట్‌లో ఓపీ నడుస్తోంది. అదే ప్రైవేటు ఆసుపత్రిలో ఇలా సాగుతుందా..' అని వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి టి.కృష్ణబాబు ప్రశ్నించారు. గురువారం మధ్యాహ్నం రుయా ఆస్పత్రిలో కలెక్టర్ వెంకటేశ్వర్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అత్యవసర కేసుల రిజిస్ట్రేషన్ విభాగం, ఎక్స్‌రే యూనిట్లు పరిశీలించారు. ఎంతమంది రేడియోగ్రాఫర్లు ఉన్నారు.. రోజువారీ ఎన్ని రిపోర్టులు ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అత్యవసర వార్డును పరిశీలించి పడకల సామర్థ్యం పెంచాలని ఆదేశించారు. ఓపీకి సరాసరి వెయ్యిమంది వస్తుండగా ల్యాబ్ పరీక్షలకు 135 మందే రావడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒకేరోజు పరీక్షల ఫలితాలతో చికిత్స అందించాలని స్పష్టం చేశారు. 70 రకాల మాత్రలు అందుబాటులో లేవని అధికారులు చెప్పారు.

వైద్యసేవలు మరింతగా మెరుగు

రుయాలో సదుపాయాలు మరింతగా ఉపయోగించుకోవడం.. అవసరమైన సేవలు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని టి.కృష్ణబాబు మీడియాకు తెలిపారు. 30 అంశాలు మెరుగుపరచడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్యం, భద్రత పెంపుతోపాటు వైద్యసేవల పెంపునకు అవసరమైన పరికరాల కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పీజీ సీట్ల సామర్థ్యం పెరగడంతో మంజూరైన రూ.90 కోట్ల నిధుల్లో సుమారు రూ.15 కోట్లతో వైద్య పరికరాలు కొనుగోలు చేస్తామన్నారు. ప్రిన్సిపల్ డా.చంద్రశేఖరన్, డీఎంహెచ్‌వో శ్రీహరి, రుయా, ప్రసూతి ఆసుపత్రుల సూపరింటెండెంట్లు రవిప్రభు, పార్థసారథిరెడ్డి, ఆర్ఎంవోలు శ్రీనివాస్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ వ్యాపార రంగంలో మహిళాశక్తి చాటాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, ఇన్‌ఛార్జి వీసీ ఉమ తదితరులు

తిరుపతి (మహిళా వర్సిటీ): పురుషులతో సమానంగా మహిళలు డిజిటల్ వ్యాపార రంగంలోనూ శక్తి సామర్థ్యాలు చూపాలని కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ, యునైటెడ్ నేషన్స్ ఏషియన్ అండ్ పసిఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఫర్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఫర్ డెవలప్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో మూడురోజులపాటు డిజిటల్ వ్యాపార రంగంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారం వర్సిటీలో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ రంగానికి అధిక ప్రాధాన్యం ఉందని, మెలకువలు నేర్చుకుని వ్యాపారాభివృద్ధి సాధించాలని తెలిపారు. వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య వి.ఉమ మాట్లాడుతూ విద్యనందించడమే కాకుండా వ్యాపార, ఉపాధి రంగంలో రాణించేందుకు వర్సిటీలో వివిధ కోర్సులు నిర్వహిస్తూ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఏపీసీఐసీటీ తెలుగు అనువాద పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. ఆప్సీ వైస్‌ఛైర్మన్ ఉమామహేశ్వరిదేవి, ఏపీసీఐసీటీ సంచాలకులు కియాంగ్‌కో, సీనియర్ కన్సల్టెంట్ ఉషావ్యాసులరెడ్డి, రిజిస్ట్రార్ రజని తదితరులు ప్రసంగించారు. మధ్యాహ్నం హోటల్ గ్రాండ్ రిడ్జ్‌లో శిక్షణ కార్యక్రమం కొనసాగింది. ఏపీసీఐసీటీ సభ్యులు ఆచార్య పి.విజయలక్ష్మి, ఆచార్య వి.దుర్గాభవాని, పీఆర్వో శ్రీరజిని పాల్గొన్నారు.

కార్డియక్ వార్డు పునఃప్రారంభించండి

మాజీ ఎంపీ చింతా మోహన్

ఈనాడు డిజిటల్, తిరుపతి: రుయాలో కార్డియక్ వార్డును పునఃప్రారంభించి వైద్యసేవలు అందించాలని మాజీ ఎంపీ చింతామోహన్ గురువారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబుకు లేఖ రాశారు. నిత్యం గుండె జబ్బులతో వందలమంది మరణిస్తున్నారని, 60 ఏళ్ల కిందట రుయా నిర్మాణానికి మొరార్జీ దేశాయ్ పునాది రాయి వేశారని, తాను ఇదే కళాశాల విద్యార్థి అని లేఖలో తెలిపారు. జిల్లాలో ఉన్న ఏకైక జనరల్ ఆసుపత్రి రుయానే కాబట్టి ఇక్కడికొచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు గుండె సంబంధిత వైద్యసేవలు అందుబాటులోకి తేవాలని ఆయన అందులో పేర్కొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.27, 2వ అంతస్తు, ఆర్.సి.రోడ్డు, తిరుపతి-1, చిత్తూరు జిల్లా -517501

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన** తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ సందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిస్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.21.10.2024** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **కె.నరేంద్రనాథ్ చౌదరి,** తండ్రి ఆంధ్రకేసరి చౌదరి, డి.నెం.2-29, కొత్త చెర్లోపల్లి, తిరుపతి,చిత్తూరు జిల్లా - 517505
2) **కె.లక్ష్మి,** భర్త నరేంద్రనాథ్ చౌదరి, డి.నెం.2-29, కొత్త చెర్లోపల్లి, తిరుపతి,చిత్తూరు జిల్లా - 517505
3) **కె.బిందుమాధవి,** తండ్రి నరేంద్రనాథ్ చౌదరి, డి.నెం.2-29, కొత్త చెర్లోపల్లి, తిరుపతి,చిత్తూరు జిల్లా - 517505

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: **రూ.55,44,980/- (యాభై ఐదు లక్షల నలభై నాలుగు వేల తొమ్మిది వందల ఎనభై రూపాయలు మాత్రమే)**
ఋణఖాతా నెం.TRPT1TF2305190012
ఋణమొత్తం రూ.30,00,000/- (ముప్పై లక్షల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది:25.07.2024 **స్వాధీనతా తేది: 21.10.2024**

స్థిరాస్తుల వివరములు:-

తిరుపతి జిల్లా మునుపటి చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, రేణిగుంట సబ్ జిల్లా, రేణిగుంట మండలం, నెం.20 తూకివాకం గ్రామలెక్కదాఖలా, సర్కారు మెట్ట, సర్వేనెం. 9బి/1సి1 లో ఎ.0.56 1/2 సెంట్లు మరియు ఇందున పడమరవైపు భాగంలో ఎ.0.28 1/4 సెంట్ల భూమి హద్దులు: తూర్పు: కె.చంద్రశేఖర్ ఆస్తి, పడమర: దొరస్వామి భూమి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: వాగు, ఈ హద్దుల మధ్య ఎ.0.28 1ఉ4 సెంట్లు భూమి లేదా 1367.3 చ.గ.. నెం.68677016/2023 (ఒరిజినల్)

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: తిరుపతి — **సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
తేది: 21.10.2024 — **వి.గోపి, 8309124131**

గాలికొదిలేశారు

- పౌరసరఫరాల గోదాం డీటీల కనుసన్నల్లో అవినీతి
- బయటకు పొక్కనివ్వని జేసీలు!
- పెచ్చరిల్లిన అక్రమాలు

పౌరసరఫరాలశాఖలో అవినీతి జరిగితే సహించేది లేదని సీఎం చంద్రబాబు సహా పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రతి సమీక్షలో స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నారు. ఇటీవల ఆయనే స్వయంగా కృష్ణా జిల్లాలో తనిఖీలు నిర్వహించి రేషన్ బియ్యం పట్టుకున్నారు. జిల్లాస్థాయిలో ఆ శాఖను పర్యవేక్షిస్తున్న జేసీల్లో చలనం లేకపోవడంతో గోదాముల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది.

పుత్తూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని పౌరసరఫరాలశాఖ గోదాముల్లో పర్యవేక్షణ కరవైంది. ఆయా గోదాం డీటీల కనుసన్నల్లో అవినీతి పెచ్చుమీరుతోంది. అడ్డుకట్ట వేయాల్సిన ఉన్నతాధికారులెవరూ పట్టించుకోకపోవడంతో ఆ శాఖ అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రేషన్ బియ్యాన్ని గోదాం నుంచి అక్రమంగా తరలించేస్తున్నారు.



పుత్తూరు పౌరసరఫరాల శాఖ గోదాము

ఇలా తరలింపు

పేదల రేషన్ బియ్యం కొందరు ఇంటి దొంగల మూలంగా పక్కదారి పడుతోంది. ఇటీవల పుత్తూరులో 213 టన్నుల బియ్యం అక్రమంగా తరలినట్లు గుర్తించి గోదాం డీటీ విష్ణును సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తిరుపతి జిల్లాలో 12, చిత్తూరు జిల్లాలో 14 గోదాంలున్నాయి. వీటికి రేణిగుంట, ఏర్పేడు, చిత్తూరు ఎఫ్‌సీఐ గోదాంల నుంచి బియ్యం తరలిస్తారు. అక్కడి నుంచి రేషన్ దుకాణాలకు లారీల్లో తరలిస్తుంటారు. ఈ క్రమంలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి.

పర్యవేక్షణ ఏదీ?

ప్రతి నెలా కొన్ని గోదాములను తనిఖీ చేయాల్సిన జేసీలు ఇతరత్రా పనుల నేపథ్యంలో ఆయా స్థానాల నుంచి కదలడం లేదు. పౌరసరఫరాల శాఖలోని ఉన్నతాధికారులు నివేదికలనే రాష్ట్ర స్థాయి అధికారులకు చెప్పి మమ అనిపిస్తున్నారు. గతంలో కొందరు ఉన్నతాధికారులు మామూళ్లకు అలవాటుపడటంతో అక్రమాల వ్యవహారాలు బయటకు పొక్కనీయడం లేదు.

పత్తాలేని తనిఖీలు..

ఈ గోదాంలను ప్రతి నెలా ఆ శాఖ ఉన్నతాధికారులు తనిఖీ చేసి సంతకం చేసి మమ అనిపించేస్తున్నారు. దీంతో సీఎస్‌డీటీలు సైతం దర్జాగా అక్రమాలకు తెర లేపుతున్నారు. పుత్తూరు గోదాంలో ఇలాంటి పరిస్థితే నెలకొంది. జిల్లాలోని అన్ని గోదాంలను ఓసారి తనిఖీ చేస్తే ఇలాంటి అక్రమాలు మరిన్ని వెలుగుచూసే అవకాశం ఉంది. ప్రతి గోదాంకు కొత్తగా వచ్చే డీటీలకు తప్పుడు సరుకుతోనే బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సమాచారం. ఇది ప్రతి గోదాంలో ఉండటంతో తెలుసుకున్న దొంగలు ఎవరికివారు బాధ్యతలు తీసుకుంటున్నారు. ఉన్నతాధికారులు తనిఖీకి వస్తే కొంత మొత్తం ముట్టజెప్పి కప్పిపుచ్చుకుంటున్నారు.

జోగుతున్న విజిలెన్స్ శాఖ

జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిద్రపోతున్నారు. అప్పుడప్పుడు తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నేరుగా కార్యాలయానికి ఫిర్యాదు అందితే తప్ప ఏ విభాగం అధికారులూ కాలు బయట పెట్టడం లేదు.

కాలినడకన తిరుమల చేరుకున్న నందమూరి రామకృష్ణ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం నందమూరి రామకృష్ణ గురువారం కాలినడకన తిరుమల చేరుకున్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు ఎన్నిక కావాలని శ్రీవారిని కోరుకున్న ఆయన ఆ మొక్కు తీర్చుకునేందుకు అలిపిరి కాలినడక మార్గంలో తిరుమల వచ్చారు. స్థానిక జీఎన్‌సీ వద్ద ఆయనకు తెదేపా జాతీయ మీడియా సమన్వయకర్త శ్రీధర్‌వర్మ స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం శ్రీవారి అభిషేక సేవలో స్వామి వారిని ఆయన దర్శించుకోనున్నారు.



నందమూరి రామకృష్ణ

గంగ సీఈగా మల్లికార్జునరెడ్డి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తెలుగుగంగ సీఈగా మల్లికార్జునరెడ్డి గురువారం నగరంలోని ఆ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కడపలో పనిచేస్తున్న ఆయన్ని ప్రభుత్వం తెలుగుగంగ ప్రాజెక్టు సీఈగా నియమించింది.



'దానా' సమాచారమిస్తున్న ఇస్రో

శ్రీహరికోట, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తుపాను సమాచారానికి సంబంధించి రెండు రాష్ట్రాలకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) పూర్తి సహకారమందిస్తున్నట్లు ఇస్రో ఎక్స్‌లో పేర్కొంది. ఈ తుపాను ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల పరిధిలో తీరం దాటనుంది. తుపానును శ్రీహరికోట రాకెట్ కేంద్రం నుంచి కక్ష్యలోకి పంపిన ఇన్శాట్-3డీఆర్, ఇన్శాట్-3డీఎస్ ఉపగ్రహాలు ఈ నెల 20 నుంచి ట్రాకింగ్ చేస్తూ కీలక సమాచారం అందిస్తున్నాయి. ఈవోఎస్-06 ఉపగ్రహం తుపాను ప్రాంతం నుంచి కీలక సమాచారం అందించింది. ఇన్శాట్-3డీఆర్ తుపాను గమనం గురించి రోజువారీ డేటా అందిస్తోంది. డేటా సాయంతో రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.



మాట్లాడుతున్న వసుధామిశ్ర, చిత్రంలో ఎంఎం నాయక్ తదితరులు

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని రాష్ట్ర ఉన్నతస్థాయి భద్రతా కమిటీ ఛైర్‌పర్సన్ వసుధా మిశ్ర అన్నారు. గురువారం తిరుపతి కలెక్టరేట్‌లో తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లా కలెక్టర్లతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీలు నిర్వహించి ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని చిన్నపాటి ప్రమాదాలకు అవకాశం లేకుండా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, అటవీశాఖ కార్యదర్శి ఎంఎంనాయక్, కలెక్టర్లు డా. వెంకటేశ్వర్, సుమిత్‌కుమార్, ఆనంద్, జేసీ శుభం భన్సల్, ఉన్నతాధికారులు శరవణన్, రోషిణి, ఉమామహేశ్వరావు, రాఘవన్, సునీల్‌కుమార్, ఈశ్వర్‌రెడ్డి, జెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు కళ్లెం..!

దేవాదాయ శాఖ నిర్ణయంతో గుత్తేదారులకు చుక్కలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో టెండర్లకు సంబంధించి జరుగుతున్న అక్రమాలకు కళ్లెం వేసేలా దేవాదాయశాఖ నిర్ణయించింది. వైకాపా హయాంలో అయిదేళ్లుగా అవినీతి, అక్రమాలతో గుత్తేదారులు వీలైనంతగా దోచుకుంటూ వచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటన్నింటికీ శాశ్వత చరమగీతం పాడేలా దేవాదాయ శాఖ నిర్ణయం అక్రమార్కులకు చెంపపెట్టుగా మారింది.

ముక్కంటి ఆలయానికి సంబంధించి భద్రతా సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, మానవశక్తిని అందించే వ్యవస్థలకు సంబంధించి వైకాపా అధికారంలో వచ్చిన టెండర్లు నిర్వహించిన దాఖలాలు లేవు. అడ్డగోలుగా పనులు దక్కించుకోవడం, కార్మికులకు ఇవ్వాల్సిన జీతాలు సక్రమంగా చెల్లించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఆలయపరంగా బిల్లులు సక్రమంగా తీసుకున్న గుత్తేదారులు కార్మికులకు నాలుగైదు నెలలకోసారి వేతనాలు ఇచ్చేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుత్తేదారులు భద్రతా సేవలకు సంబంధించి టెండర్లు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నం చేశారు. ఈ క్రమంలో టెండర్ల రోజున ఎవరూ రానీయకుండా చేయడం, వేసేందుకు వచ్చిన వారిపై దాడులకు తెగబడటంతో విమర్శలు వెల్లువెత్తాయి. ఇలాంటి విమర్శలకు పూర్తి స్థాయిలో చెక్ పెట్టేందుకు సీఎం చంద్రబాబు దేవాదాయ శాఖ సమీక్షలో ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఆలయాలకు మార్గదర్శకాలు

దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ ఇచ్చిన మార్గదర్శకాలు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలకు చేరాయి. అన్ని ఆలయాలతో పాటు స్థానిక ఆలయానికి సంబంధించి భద్రతా సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, మానవశక్తిని అందించే వ్యవస్థలకు రాష్ట్రస్థాయిలో దేవాదాయ శాఖ కేంద్ర కార్యాలయం తరపున టెండర్లు నిర్వహించనున్నారు. ఆ మేరకు టెండర్ దక్కించుకున్న గుత్తేదారులకు ఆయా ఆలయాల నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నారు. దీంతో అక్రమాలకు చెక్ పడే అవకాశముంది.

శ్రీసిటీలో భద్రతా ప్రమాణాల తనిఖీ బృందం

శ్రీసిటీ(వరదయ్యపాలెం), న్యూస్‌టుడే: విశ్రాంత ఐఏఎస్ అధికారి వసుధామిశ్రా నేతృత్వంలోని పారిశ్రామిక భద్రతా ప్రమాణాల ఉన్నత స్థాయి తనిఖీ బృందం మూడురోజుల శ్రీసిటీ పర్యటన గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా శ్రీసిటీలోని డైకిన్, డానియలీ, కింబర్లీ క్లార్క్, ఆల్‌స్టోమ్‌లలో విస్తృత తనిఖీలు నిర్వహించి భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. శ్రీసిటీలోని పరిశ్రమలలో అమలు చేస్తున్న పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీసిటీ ఎండీ రవీంద్రసన్నారెడ్డి వారికి శ్రీసిటీ ప్రగతిని, పర్యావరణ పరిరక్షణ చర్యలు వివరించారు.



భద్రతా ప్రమాణాలు పరిశీలిస్తున్న తనిఖీ బృందం



పులికాట్‌కు జలకళ

సూళ్లూరుపేట, నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల పరిధిలో విస్తరించిన పులికాట్ సరస్సుకు జలకళ సంతరించుకుంది. ఇటీవల వర్షాలకు నీరు చేరింది. ఆహార భాండాగారం కావడంతో కొత్తరూపు కనిపిస్తోంది. పక్షుల తాకిడి మొదలైంది. ఎర్రకాళ్ల కొంగలు ఆహార వేట కొనసాగిస్తున్నాయి. మరోవైపు జాలర్లు రాత్రీపగలు చేపలు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి సందర్శకులు వస్తున్నారు. దిల్లీ, ఇతర రాష్ట్రాల నుంచి శ్రీహరికోటలోని షార్ సందర్శనకు వచ్చిన విద్యార్థులు తిరుగు ప్రయాణంలో పులికాట్‌లోని పక్షుల్ని చూసి ఆనందించారు.



ఎర్రకాళ్ల కొంగలు

భూసేకరణకు కసరత్తు

సూళ్లూరుపేట: సత్యవేడు మండలంలో ప్రభుత్వం భూసేకరణ చేసేందుకు రెవెన్యూ యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు సత్యవేడు రెవెన్యూ సిబ్బంది తలమునకలయ్యారు. బుధవారం నుంచి సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయంలోనే తహసీల్దార్ సుబ్రహ్మణ్యంతోపాటు రెవెన్యూ సిబ్బంది ఉండి రాత్రి పొద్దు పోయే వరకు దస్త్రాలు పరిశీలించారు. సత్యవేడు మండలం ఇరుగళం, కొల్లడం, ఈటిపాకం రెవెన్యూ గ్రామాల పరిధిలో 200 ఎకరాలకు పైగా భూసేకరణ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందులో 500కు పైగా సర్వే నంబర్లు ఉన్నాయి.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.27, 2వ అంతస్తు, ఆర్.సి.రోడ్డు, తిరుపతి-1, చిత్తూరు జిల్లా -517501

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిలెడ్ గా రూపాంతరం చెందిన** తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ సందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిస్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.21.10.2024** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **కొండూరు రాధిక (చనిపోయినారు),** భర్త కె.రాజశేఖర్
2) **కొండూరు రాజశేఖర్,** తండ్రి క్రిష్ణంరాజు, డి.నెం.1-321-4, లక్ష్మీనగర్, పుత్తూరు, చిత్తూరు జిల్లా 517583
3) **కొండూరు విష్ణుసాయి, తండ్రి రాజశేఖర్,** డి.నెం.1-321-4, లక్ష్మీనగర్, పుత్తూరు, చిత్తూరు జిల్లా 517583
4) **కొండూరు ప్రభావతి,** భర్త రవివర్మ, డి.నెం.20-2-548/ఇ6, మారుతినగర్, కొర్లగుంట, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501
5) **కె.భార్గవి,** తండ్రి రాజశేఖర్, డి.నెం.1-321-4, లక్ష్మీనగర్, పుత్తూరు, చిత్తూరు జిల్లా 517583
(చనిపోయిన నెం.1 యొక్క వారసులు 3,5 వారలు మరియు నెం.3 వారు గ్యారంటార్లలో ఒకరు.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.49,19,479 /- (నలభై తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) ఋణఖాతా నెం.TRPT1TF1801270007
ఋణమొత్తం రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది:22.06.2024 **స్వాధీనతా తేది: 21.10.2024**

స్థిరాస్తుల వివరములు:-

ఐటంనెం.1:- చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, పుత్తూరు సబ్ జిల్లా, వడమాలపేట మండలం, నెం.26, అలిమేలు మంగాపురం అనే అబ్బికండ్రిగ గ్రామలెక్కదాఖలా మెట్ట సర్వేనెం.210/2బి లో ఎ.1.55 సెంట్లు లేదా 0.627 హెక్టార్ల భూమిని మార్పు చేసి వేసిన ఇంటి లేఔట్ ప్లాట్లలో ప్లాటు నెం.2 యొక్క విస్తీర్ణం 64.16 చ.గ. మరియు ఇందున అసెస్‌మెంట్ నెం.257తో నిర్మించిన షాపు రూము హద్దులు: తూర్పు: సివిల్ రోడ్డు, పడమర: ప్లాటు నెం.2బి, ఉత్తరం: వరదరాజు సురేఖకు చెందిన ప్లాటు నెం.1, దక్షిణం: కొండూరు సులోచనకు చెందిన ప్లాటు నెం.2ఎ. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర:35అ. లేదా 10.668మీ. ఉత్తరం నుండి దక్షిణం: 16 1/2 అ. లేదా 5.09మీ. వెరశి మొత్తం 577.5చ.అ. లేదా 64.16 చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన షాపు రూము అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధాలతో సహా.

ఐటంనెం.2:- చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, పుత్తూరు సబ్ జిల్లా, వడమాలపేట మండలం, నెం.26, అలిమేలు మంగాపురం అనే అబ్బికండ్రిగ గ్రామలెక్కదాఖలా మెట్ట సర్వేనెం.210/2బి1బి లో ఎ.2.00 సెంట్లు లేదా 0.809 హెక్టార్ల భూమి మరియు సబ్ డివిజన్ అనంతరం సర్వేనెం.210/2బి 1బి2 లో ఎ.0.85 సెంట్లు లేదా 0.344 హెక్టార్ల భూమి ని మార్పు చేసి బాలాజినగర్ పేరుతో వేసిన ఇంటి లేఔట్ ప్లాట్లలో

ప్లాటు నెం.6కు హద్దులు కొలతల వివరములు:-తూర్పు: ప్లాటు నెం.5ఎ, పడమర: 20అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.7, దక్షిణం: ప్లాటు నెం.6ఎ, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 67అ. లేదా 20.421 మీ., ఉత్తరం నుండి దక్షిణం: 20అ. లేదా 6.096 మీటరు వెరశి మొత్తం142.22 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ప్లాటు నెం.16కు హద్దులు కొలతల వివరములు:-తూర్పు: ప్లాటు నెం.15, పడమర: కె.రాధిక ప్లాట్లు, ఉత్తరం: ప్లాటు నెం.15, దక్షిణం: ప్లాటు నెం.19ఎ. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 64అ. లేదా 19.507మీ., ఉత్తరం నుండి దక్షిణం: 20అ. లేదా 6.096 మీటరు వెరశి మొత్తం 142.22 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ప్లాటు నెం.17కు హద్దులు కొలతల వివరములు:-తూర్పు: 20 అ. వెడల్పు గల రోడ్డు, పడమర: కె.రాధిక వద్దనున్న భూమి, ఉత్తరం: ప్లాటు నెం.16, దక్షిణం: ప్లాటు నెం.18. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 50అ. లేదా 15.240మీ., ఉత్తరం నుండి దక్షిణం: 20అ. లేదా 6.096 మీటరు వెరశి మొత్తం 133.33 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ప్లాటు నెం.18కు హద్దులు కొలతల వివరములు:-తూర్పు: 20అ. వెడల్పు గల రోడ్డు, పడమర: కె.రాధిక వద్దనున్న భూమి, ఉత్తరం: ప్లాటు నెం.17, దక్షిణం: ప్లాటు నెం.19, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 50అ. లేదా 15.240మీ., ఉత్తరం నుండి దక్షిణం: 22అ. లేదా 6.705 మీటరు వెరశి మొత్తం 122.22 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ప్లాటు నెం.19కు హద్దులు కొలతల వివరములు:-తూర్పు: 20అ. వెడల్పు గల రోడ్డు, పడమర: కె.రాధిక వద్దనున్న భూమి, ఉత్తరం: ప్లాటు నెం.18, దక్షిణం: రైల్వే బి-క్లాస్ భూమి, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 45అ. లేదా 13.716మీ., ఉత్తరం నుండి దక్షిణం: 22అ. లేదా 6.705 మీటరు వెరశి మొత్తం 110.00 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ప్లాటు నెం.19ఎ కు హద్దులు కొలతల వివరములు:-తూర్పు: 20అ. వెడల్పు గల రోడ్డు, పడమర: కె.రాధిక వద్దనున్న భూమి, ఉత్తరం: ప్లాటు నెం.19, దక్షిణం: రైల్వే బి-క్లాస్ భూమి, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 45అ. లేదా 13.716మీ., ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు 5అ. లేదా 1.524 మీ. మరియు పడమర వైపు: 12అ. లేదా 3.657 మీటరు వెరశి మొత్తం 42.5 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ప్లాటు నెం.6ఎ కు హద్దులు కొలతల వివరములు:-తూర్పు: ప్లాటు నెం.5బి, పడమర: 20అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాటునెం6, దక్షిణం: రైల్వే బి-క్లాస్ భూమి, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 67అ. లేదా 20.421మీ., ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు 1అ. లేదా 0.304మీ. మరియు పడమర వైపు: 8అ. లేదా 2.438 మీటరు వెరశి మొత్తం 33.5చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ప్లాటు నెం.5ఎ కు హద్దులు కొలతల వివరములు:-తూర్పు: పుత్తూరు- తిరుపతి నేషనల్ హైవే రోడ్డు, పడమర: ప్లాటు నెం.6, ఉత్తరం: ప్లాటు నెం.5, దక్షిణం: విజయభాస్కర్‌రాజు భూమి, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 10అ. లేదా 30.480మీ., ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు 2అ. లేదా 0.609 మీ. మరియు పడమర వైపు: 17అ. లేదా 5.181 మీటరు వెరశి మొత్తం 105.55 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: తిరుపతి — **సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
తేది: 21.10.2024 — **వి.గోపి, 8309124131**

వైకాపా నేతల సేవలోనే వ్యవసాయాధికారి

ఎమ్మెల్యేకు రైతుల ఫిర్యాదు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి నాలుగు నెలలు గడుస్తున్నా.. సూళ్లూరుపేట మండల వ్యవసాయాధికారి ఎస్.కవిత వైకాపా నేతల సేవలోనే తరిస్తున్నారని, వారు చెప్పినట్లే విధులు నిర్వహిస్తున్నారంటూ రైతులు ఎమ్మెల్యే విజయశ్రీ దృష్టికి తీసుకెళ్లారు. సూళ్లూరుపేటలో రాయితీ వరి విత్తనాల పంపిణీ కార్యక్రమానికి గురువారం ఎమ్మెల్యే వచ్చారు. కార్యక్రమం పూర్తయ్యాక మంగళంపాడు రైతులు పలువురు వ్యవసాయాధికారిపై ఫిర్యాదు చేశారు. ఆమె వివరాలు రైతులకు తెలియజేయడం లేదని, ఏదైనా అడిగితే మీరు సీఎం, జిల్లా కలెక్టరా.. మీకు తెలియాలా... అంటూ మండిపడుతున్నారని వారు చెప్పారు. ఈ-పంట నమోదులోనూ, ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఏమి వచ్చినా తెదేపా వారికి ఇవ్వడం లేదని, అన్నీ వైకాపా నేతలు చెప్పిన వారికే ఇస్తున్నారని ఆరోపించారు. రాయితీ పరికరాలకు తాము నగదు చెల్లిస్తే.. వైకాపా వారికి సామగ్రి అందజేసి, తమకు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. ఈ-పంట నమోదులో లోపాలు ఉన్నాయని వారు తెలిపారు. ఏళ్ల తరబడి నుంచి ఇక్కడే ఆమె ఉంటూ వైకాపా నేతల కనుసన్నల్లోనే విధులు నిర్వహిస్తున్నారని వారు వివరించారు.



ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న రైతులు

ఎర్ర చందనం కేసులో ఐదేళ్ల జైలు

తిరుపతి (లీగల్): ఎర్రచందనం రాష్ట్ర స్థాయి ప్రత్యేక జిల్లా సెషన్సు కోర్టులో నిందితునికి ఐదేళ్ల జైలుశిక్ష, రూ. 6లక్షల జరిమానా ప్రత్యేక అదనపు జిల్లా సెషన్సు జడ్జి ఎ.నరసింహమూర్తి గురువారం తీర్పు వెలువరించినట్లు కోర్టు ప్రత్యేక ఏపీపీ కె.నగేష్, కోర్టు లైజన్ అధికారులు జె.చంద్రశేఖర్‌రాజు, హరినాథరాజులు తెలిపారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని యర్రగుంట్లకు చెందిన మంగపట్నం వరప్రసాద్‌ను 2019 డిసెంబరు 8న ప్రొద్దుటూరు రేంజ్ పరిధిలో 60 కేజీల ఎర్రచందనం దుంగలతో అటవీ అధికారులు పట్టుకున్నారు. కేసు సాక్ష్యాధారాలతో రుజువు కావడంతో న్యాయమూర్తి జైలుశిక్ష, జరిమానా విధించారు.

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతు ధర)	126
రిటైల్	148
లేయర్	115
బ్రాయిలర్స్	212
బ్రాయిలర్స్ స్కిన్ లెస్	244
లేయర్ మాంసం	195

దొంగకు ప్రయాణికుల దేహశుద్ధి

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: విశాఖపట్నం నుంచి కడప మీదుగా నడిచే తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో ఓ దొంగ చోరీకి యత్నించారు. గురువారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో ఏర్పేడు సమీపంలో రైలులోని మరుగుదొడ్డిలో దాక్కోవడాన్ని ప్రయాణికులు గుర్తించారు. బయటకు రప్పించి ఆరాతీసిన ప్రయాణికులు అతనికి దేహశుద్ధి చేశారు. అనంతరం మరుగుదొడ్డిలోనే ఉంచి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైలు తిరుపతికి చేరుకోగానే పోలీసులు దొంగను అదుపులోకి తీసుకున్నారు. దొంగను చితకబాదే వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దొంగ వద్ద ఎలాంటి సొత్తు లభించకపోవడంతో వదిలేసినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే ఓ మహిళ మెడలోని బంగారు తాడు, టీసీ ట్యాబ్, పలువురి ఫోన్లు, ఏటీఎం కార్డులు అపహరణకు గురైనట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. దీనిపై అధికారులకు సమాచారం లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

12 కిలోల గంజాయి స్వాధీనం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో విక్రయానికి సిద్ధం చేసిన 12 కిలోల గంజాయిని రెండో పట్టణ పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. రెండో పట్టణ సీఐ వెంకటేశులు వివరాల మేరకు.. గురువారం స్థానిక జైహింద్ పురానికి సమీపంలో స్వర్ణముఖినది పాత వంతెన వద్ద ఇద్దరు వ్యక్తులు గంజాయిని విక్రయించేందుకు తీసుకొచ్చినట్లు సమాచారం రావడంతో రెవెన్యూ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. నిందితులు ఒడిశాలోని గజపతి జిల్లాకు చెందిన రంజన్‌కుమార్ కరోడో, చిత్తూరు జిల్లా, ఎస్ఆర్‌పురం మండలానికి చెందిన బాబుగా గుర్తించామన్నారు. **పాకాల:** స్థానిక రైల్వే కూడలిలో గురువారం ఓ వ్యక్తి నుంచి పాకాల పోలీసులు రూ. 72 వేల విలువైన ఆరు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గురువారం సీఐ మద్దయ్యాచారి వివరాలను వెల్లడించారు. స్థానిక రైల్వే జంక్షన్‌లో పోలీసులు నిఘాలో ఉండగా తమిళనాడుకు చెందిన శరవణ శంకర్ అనే వ్యక్తి సంచితో బయటకు వస్తూ పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించడంతో పట్టుకుని విచారించారు. విశాఖపట్నం నుంచి చెన్నైకి తీసుకెళ్తున్నట్లు చెప్పాడు. కేసు నమోదు చేశారు.

మద్యం మత్తులో ఎస్సైపై దురుసు ప్రవర్తన

భాకరాపేట, న్యూస్‌టుడే : భాకరాపేట హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌ను వీఆర్‌కు పంపుతూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. భాకరాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి బీటు విధులకు హాజరయ్యారు. మద్యం మత్తులో ఉన్న ఆయన బీటును తనిఖీ చేసేందుకు వెళ్లిన ఎస్సైపై దురుసుగా ప్రవర్తించడంతో ఆయన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం ఆయనను వీఆర్‌కు పంపుతూ ఆదేశాలు జారీ చేశారు.

రేపటి నుంచి స్కూల్‌గేమ్స్ ఎంపిక పోటీలు

తిరుపతి(క్రీడలు): ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్- 19 స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎస్.జయరామయ్య తెలిపారు. 26న తిరుపతి బాలాజీకాలనీలోని శ్రీవిశ్వేశ్వర యోగా సర్చ్ ఇన్‌స్టిట్యూట్ వేదికగా యోగాసన పోటీలు, 27న రేణిగుంట జడ్పీ బాలికల పాఠశాలలో సాఫ్ట్ టెన్నిస్, స్క్వాష్, ఉషు, తిరుపతి శ్రీశ్రీనివాస క్రీడా సముదాయంలో క్రికెట్ పోటీలు, 30న చిత్తూరు డీఎస్‌ఏ స్టేడియంలో ఖోఖో, రోప్ స్కిప్పింగ్, ఫెన్సింగ్ పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు 93936 21004లో సంప్రదించాలని సూచించారు.

తిరుపతి

● తిరుపతి ● చంద్రగిరి

కృష్ణబాబుకు వినతులు

తిరుపతి (వైద్యవిభాగం): వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి టి.కృష్ణబాబు గురువారం రుయాలో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా పలువురు ఆయనకు పలు సమస్యలు విన్నవించారు. మధ్యాహ్నం 3 నుంచి మృతదేహంతో మహాప్రస్థానం వాహనం కోసం ఎదురు చూస్తున్నామని మృతుడి బంధువులు ఫిర్యాదు చేశారు. జీతాలు సక్రమంగా చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికులు నివేదించారు. ఎన్టీఆర్ వైద్యసేవ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పారా మెడికల్ విద్యార్థులు స్టైఫండ్ ఇప్పించాలని కోరారు. పడకలకు దీటుగా సిబ్బంది నియామకం చేయాలని కోరారు. రుయాలో గ్యాస్ట్రో విభాగం లేక.. ప్రైవేటులో డబ్బులు కట్టలేక ఇబ్బందిపడుతున్నామని సునీత విన్నవించగా.. ఆరోగ్యశ్రీ పరిధిలో స్విమ్స్‌లో చికిత్స అందించాలని డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిని ఆయన ఆదేశించారు.

ఓ-నెగిటివ్ రక్తదాతలు స్పందించాలి

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ సీటీ సర్జరీ విభాగం పర్యవేక్షణలో గుండె శస్త్రచికిత్స చేసుకునే రోగికి ఓ నెగిటివ్ రక్తం అవసరమని ఎంఎస్ డాక్టర్ రామ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శస్త్ర చికిత్స జరిగే సమయానికి ఆరు యూనిట్ల రక్తం అవసరమని, రక్తదాతలు ముందుకు రావాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

న్యూస్‌టుడే, తిరుపతి (నగరపాలిక)

సమస్య: ఆర్సీ రోడ్డులోని సీఆర్‌ఐ గోదాము సమీపంలో తుడా ప్లాట్స్ వద్దపైప్‌లైన్ పగిలి తాగునీరు వృథా అవుతోంది. – నాగరాజు, ఆర్సీ రోడ్డు

సమాధానం: లీకేజీ అరికడతాం. - **శ్యాంసుందర్, ఎస్ఈ**

సమస్య: ప్రకాశంపార్కు నుంచి అన్నారావు కూడలి వరకు కొత్త రోడ్డులో స్పీడ్ బ్రేకర్లపై జిబ్రా లైన్లు, సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.– **గోపిక, ఖాదీకాలనీ**

సమాధానం: పరిశీలించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం. – శ్యాంసుందర్, ఎస్ఈ, నగరపాలిక

సమస్య: బాలాజీకాలనీలో ఆదిత్యటవర్స్ వీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. – **రమణకుమార్, బాలాజీకాలనీ**

సమాధానం: కుక్కల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతాం. – నాగేంద్రరెడ్డి, పశువైద్యాధికారి

మురుగు తొలగింపు.. దీపాల ఏర్పాటు

తిరుపతి (గ్రామీణ): శ్రీనగర్ కాలనీ రెండో క్రాస్‌లో నీరు నిల్వ ఉంటోందని 'మేమున్నాం మీకు తోడుగా'లో రాగా అధికారులు చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి వేదాంతపురం కూడలిలో హైమాస్ట్‌దీపాలు ఏర్పాటు చేశారు.

భాకరాపేట, న్యూస్‌టుడే: స్థానిక బీసీ కాలనీలో వీధి దీపం వెలిగింది. గురువారం 'ఈనాడు'లో సమస్య ప్రచురితం కావడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి సిబ్బందిని పంపి మరమ్మతు చేయించారు.

స్పందనకు వందనం



ముఖ్యమంత్రితో పి.రాజేంద్ర ప్రసాద్

ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: నర్సింగాపురం సమీపంలో గల వెంకట పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీ అధినేత పి.రాజేంద్ర ప్రసాద్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.లక్ష విరాళం అందించారు. గురువారం విజయవాడలో ముఖ్యమంత్రిని కలిసి విరాళం అందించినట్లు ఆయన తెలిపారు.

'న్యాయ కళాశాలల అనుమతులు రద్దు చేయాలి'

తిరుపతి (బైరాగిపట్టెడ): ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న ఎస్వీయూ పరిధిలోని నూతన న్యాయ కళాశాలల అనుమతులు రద్దు చేయాలని గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో వీసీ ఆచార్య అప్పారావుకు వినతి పత్రం సమర్పించారు. నిబంధనలకు వ్యతిరేకంగా కొత్తగా అనుమతి పొందిన కేఎంఆర్, రాయలసీమ కళాశాలల అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండు చేశారు. పూజారి రాఘవేంద్ర, సురేంద్ర, ఉమేష్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బార్లా.. మద్యం దుకాణాలా?

● అనుమతులు లేకుండా పర్మిట్ హాళ్లు
● అంటకాగిన వారిదే పెత్తనం

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: **ఐదేళ్లూ** వైకాపాతో అంటకాగిన మద్యం వ్యాపారులు ఇప్పుడు అధికార పార్టీ వైపునకు వచ్చి పెత్తనం చెలాయిస్తున్నారు. ఓ ప్రజాప్రతినిధి అండతో కొందరు కూటమిగా ఏర్పడి టెండర్లు దక్కించుకున్నారు. తమదే అధికారమంటూ అధికారులను ప్రలోభపరుచుని మద్యం రిటైల్ దుకాణాలు బార్లా తెరిచారు. పర్మిట్ గదులకు అనుమతులు లేకున్నా వసతులు కల్పించి యథేచ్ఛగా తాగిస్తున్నారు. పుణ్యక్షేత్రం తిరుపతిలో నిషేధిత ప్రాంతాల్లోనూ మద్యం దుకాణాల ఏర్పాటుకు యత్నిస్తున్నారు.

తిరుపతి అర్బన్‌లో 32 మద్యం దుకాణాలకు టెండర్లు పూర్తయ్యాక తాత్కాలిక అనుమతులతో ఏర్పాటు చేశారు. జన సందడి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో దుకాణాల ఏర్పాటుకు ప్రయత్నించారు. సరైన స్థలం.. భవనాల కోసం ఎదురుచూస్తూ మరోచోట దుకాణాలు ఏర్పాటు చేశారు. వాటిలో రిటైల్‌గా సీలువేసిన సీసాలు విక్రయించాల్సి ఉంది. దుకాణానికి సమీపంలోని గదులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగించకూడదు. అయితే రైల్వేకాలనీ, జీవకోన, మంగళం, ముత్యాలరెడ్డిపల్లి, కొర్లగుంట, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో మద్యం దుకాణాలకు అనుసంధానంగా మద్యం తాగేందుకు వీలుగా హాళ్లు, గదులు ఏర్పాటు చేశారు. వారికి అవసరమైన మంచి నీటి సీసాలు, ప్యాకెట్లు, గ్లాసులు, చిరుతిళ్లు ఉంచారు. కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేశారు. చివరకు బార్లా తెరిచి మద్యం లూజుగానూ విక్రయిస్తున్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం విక్రయించాల్సి ఉండగా.. వేకువజాము నుంచే దుకాణాలు తెరుస్తున్నారు. అడిగిన వారికి లేదనకుండా మద్యం అమ్మేస్తున్నారు.



మద్యం దుకాణం పరిధిలోనే సిట్టింగ్ ఏర్పాట్లు

నిషేధిత ప్రాంతంలో ఏర్పాటుకు కసరత్తు

పుణ్యక్షేత్రం తిరుపతిలో రైల్వే స్టేషన్ నుంచి లీలామహల్, కపిల తీర్థం మీదుగా అలిపిరికి అటు నుంచి స్విమ్స్ వరకు మద్యం దుకాణాల ఏర్పాటుకు నిషేధం ఉంది. గతానికి ఇప్పటికీ ఉన్న లొసుగులను అడ్డుపెట్టుకుని రైల్వేస్టేషన్‌కు సమీపంలోని కస్తూర్బా సందులో మద్యం దుకాణం పెట్టేందుకు గతంలో పెద్దిరెడ్డి అనుమాయులుగా పేరున్న ఓ వ్యాపారి ప్రస్తుత ప్రజాప్రతినిధి అండతో ప్రయత్నాలు సాగిస్తున్నారు. రైల్వే స్టేషన్, శ్రీగోవిందరాజ స్వామి ఊరేగింపు మార్గాలకు అతి సమీపంలో దుకాణ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వవద్దని స్థానికులు తిరుపతి అర్బన్ ఎక్సైజ్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాల్సి ఉంది.

సివిల్ సర్వీసెస్ ఉద్యోగ క్రీడా ఎంపికలు

తిరుపతి(క్రీడలు): అఖిల భారత సివిల్ సర్వీసెస్ ఉద్యోగులకు జిల్లాస్థాయి క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు శాప్ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో) సయ్యద్ సాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, చదరంగం, హాకీ, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, మోగా, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ క్రీడాంశాలు, 30న కబడ్డీ, కుస్తీ, బాస్కెట్‌బాల్, ఖోఖో, ఫుట్‌బాల్, స్విమింగ్, వాలీబాల్, క్రికెట్ క్రీడాంశాల్లో ఎంపిక పోటీలు ఉంటాయని, ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా, పురుష ఉద్యోగులు అర్హులని తెలిపారు.

అమ్మవారి ఆలయంలో బదిలీలు

తిరుచానూరు: శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయ సిబ్బందిని భారీగా బదిలీ చేశారు. ఏఈవో రమేష్ స్థానంలో దేవరాజులును, సూపరింటెండెంట్ శేషగిరి స్థానంలో ప్రసన్నకుమార్‌ను నియమించారు. ఆలయ ఆర్జిత ఇన్‌స్పెక్టర్ గణేష్‌ను డిప్యూటీ ఈవో కార్యాలయానికి, అక్కడ పని చేస్తున్న మురళిని తిరుపతికి బదిలీ చేశారు. ప్రసాదాల ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌ను ఉగ్రణానికి, ఉగ్రణం ఇన్‌స్పెక్టర్ జయకుమార్‌ను హెచ్‌ఆర్‌లో రిపోర్టు చేయామని ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్జితం ఇన్‌స్పెక్టర్‌గా సుబ్బరాయులు, ప్రసాదాల ఇన్‌స్పెక్టర్‌గా చలపతిని నియమించారు.

ఆధార్ సేవలు సద్వినియోగం

తిరుపతి (గ్రామీణ): ప్రత్యేక ఆధార్ కేంద్రాల సేవలను విద్యార్థులు ఎక్కువగా వినియోగించుకున్నారని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. శుక్రవారం పద్మావతీపురం, తుమ్మలగుంట, పేరూరు, దామినేడు, తిరుమలనగర్, తుడాక్వార్టర్స్ వద్ద ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

చదువులో పోటీ.. ప్రగతిలో మేటి

తిరుపతి (బైరాగిపట్టెడ): విద్యార్థుల చదువులో పోటీతత్వం ఉండాలని, తద్వారా మంచి మార్కులు సాధించి ఉన్నతంగా ఎదుగుతారని శ్రీవేంకటేశ్వర చిల్డ్రన్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని పి.సప్నలత అన్నారు. గురువారం తిరుపతి కరకంబాడి రోడ్డు టీఎన్ పాలెంలోని శ్రీవేంకటేశ్వర హైస్కూల్ న్యూజెన్ క్యాంపస్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా 8,9,10 తరగతి విద్యార్థులకు 'ఇంటర్నెట్ వినియోగం వల్ల లాభనష్టాలు, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరిగాయి. మొదటి, ద్వితీయ, తృతీయ, స్థానాల్లో కె.ఆర్తిక, ఎం.ఎస్.సారథి శ్రీనివాసన్, టి.జయనిరెడ్డి నిలిచారు. 'ఈనాడు' నుంచి అందించిన బహుమతులు, ప్రశంసా పత్రాలను హెచ్‌ఎం పి.సప్నలత, ఉపాధ్యాయులు డి.గాయత్రి, బి.విజయలక్ష్మి అందించారు.



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ● బహుమతులతో కె.ఆర్తిక, ఎం.ఎస్.సారథి శ్రీనివాసన్, టి.జయనిరెడ్డి

చంద్రగిరి అభివృద్ధికి కమిటీ

చంద్రగిరి గ్రామీణ: చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో 25 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. కమిటీని ఏర్పాటు చేసి చంద్రగిరి అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపుతామన్నారు. గురువారం స్థానిక కృష్ణ మందిరంలో తెదేపా సీనియర్ నాయకులతో సమావేశమైన ఆయన పంచాయతీ అభివృద్ధికి ఓ కమిటీ ఉంటే బాగుంటుందన్న ప్రతిపాదన తెచ్చారు. ఎమ్మెల్యే నాని అధ్యక్షుడు కాగా సభ్యులుగా దుబాసి రామ్మూర్తి, పి.జనార్దన్‌రెడ్డి, వి.రమేష్‌రెడ్డి, నాగరాజు నాయుడు, శివ కోటేశ్వర్‌రెడ్డి, గౌస్ బాషా, ప్రమీల వాసు, ఓంకార్ భరద్వాజ్, గోపి ఉన్నారు. సీనియర్ నాయకుడు రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు రీసర్వేపై గ్రామసభలు

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే : రీసర్వే గ్రామాలు తనపల్లి, పాతకాల్వలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించనున్నట్టు గ్రామీణ తహసీల్దార్ రామాంజులు నాయక్ తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కార వేదికగా పల్లె పండుగ

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. గురువారం రాయలపురం, చంద్రగిరి, మూలపల్లి పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. ప్రజల వద్దకే ప్రభుత్వ అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధి నిధులు రూ.16.59 కోట్లతో మురుగు కాలువల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. డీపీవో సుశీల, ఎమ్మార్వో శివరామ సుబ్బయ్య, ఎంపీడీవో శేఖర్ పాల్గొన్నారు.



నారావారిపల్లెలో అధికారులతో మాట్లాడుతున్న పులివర్తి నాని

● ముఖ్యమంత్రి చంద్రబాబు స్వగృహంలో మౌలిక వసతులపై ఎమ్మెల్యే పులివర్తి నాని ఆరాతీశారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు, పోలీసు బలగాలు ఉండటానికి వసతి సముదాయాల ఏర్పాట్లపై ప్రభుత్వ అధికారులతో చర్చించారు. ఎ.రంగంపేట నుంచి కొంగరవారిపల్లి వరకు రోడ్డుకు ఒకవైపు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులు కోరారు.



అన్నదానం చేస్తున్న డా.సిపాయి సుబ్రహ్మణ్యం తదితరులు

ఆసుపత్రిలో అన్నదానం

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రష్ ఆసుపత్రి అధినేత, ఎమ్మెల్సీ డా.సిపాయి సుబ్రహ్మణ్యం సతీమణి శాంతి సుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా గురువారం అన్నదానం నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. డా.సిపాయి సాగర్ రెడ్డి, డా.మౌనరెడ్డి పాల్గొన్నారు.

సమగ్రంగా భూరికార్డుల తయారు

చిన్నగొట్టిగల్లు: భూసర్వేలో లోపాలు సవరించి భూరికార్డులు సమగ్రంగా రూపొందిస్తామని తహసీల్దారు జనార్దనరాజు తెలిపారు. కోటబైలులో జరిగిన రీసర్వేపై గురువారం గ్రామసభ నిర్వహించారు. 75 మంది రైతులు అర్జీలు సమర్పించారు. రీసర్వే డీఐ చంద్రబాబు, ఆర్ఐ శ్రీనివాసులు, సర్వేయర్లు గణేష్, కేశవులు, సాదిక్, రహంతుల్లా, వీఆర్వో సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

'ఊహల్లో జీవితాలు' చిత్రం పోస్టర్ల ఆవిష్కరణ

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: 'ఊహల్లో జీవితాలు' చిత్రం దర్శకుడు సుభాష్ బాబు గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. నటులు పద్మ, కరాటే ధనంజయ్, రెడ్డెప్ప, యూట్యూబ్ స్టార్ పొట్టిమామ(రవీంద్ర), లక్ష్మి, రాజు, నాయక్ భాయ్ పాల్గొన్నారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

చంద్రగిరి: శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి.

'అవినీతిపై ప్రశ్నించే హక్కు చెవిరెడ్డికి లేదు'

చంద్రగిరి గ్రామీణ: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నానిపై అసత్య ఆరోపణలు చేయడాన్ని తెదేపా సీనియర్ నాయకుడు కుమార్ రాజా రెడ్డి ఖండించారు. గురువారం రాయలపురంలో ఆయన మాట్లాడారు. అవినీతి, భూకబ్జాలు, సహజ వనరుల దోపిడీపై మాట్లాడే హక్కు చెవిరెడ్డికి లేదన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

తిరుపతి (బైరాగిపట్టెడ): జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ద్వారా రెండు వారాలుగా జరుగుతున్న శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొ.సి.రంగనాథన్ మాట్లాడారు. డీడీఈ డిప్యూటీ డైరెక్టర్ డా.భరత్ భూషణ్ రథ్ పాల్గొన్నారు.

హియా జ్యువెలరీ వార్షికోత్సవం

తిరుపతి (గాంధీరోడ్డు): స్థానిక కేటీ రోడ్డులోని అన్నారావు కూడలి సమీపంలో బంగారు ఆభరణాలకు నెలవైన హియా జ్యువెలరీ ఐదో వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. షోరూం అధినేత్రి రాయపాటి రాధికా కుమార్ జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్షికోత్సవంలో భాగంగా కుందన్, పచ్చి, విక్టోరియన్ బంగారు ఆభరణాలపై తరుగు ఉండదని, డైమండ్ జ్యువెలరీ క్యారెట్ ధర రూ.56 వేలు మాత్రమేనని తెలిపారు.



జ్యోతి వెలిగిస్తున్న రాయపాటి రాధికా కుమార్ తదితరులు

అందుబాటులో అరుదైన శస్త్రచికిత్సలు

తిరుపతి (వైద్యవిభాగం): రేణిగుంట రోడ్డులోని అస్టర్ నారాయణాద్రి ఆసుపత్రిలో ఆధునిక పద్ధతిలో కార్డియాక్ సర్జరీ నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి డైరెక్టర్ డా.సునందకుమార్ రెడ్డి తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, అరుదైన శస్త్రచికిత్సల కోసం చెన్నై, హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. డాక్టర్ త్రిలోక్ మాట్లాడుతూ. . ఎంఐసీఎస్ సర్జరీలతో రోగులు త్వరగా కోలుకునే వెసులుబాటు ఉందన్నారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.శ్రీధర్ ముని, డా.ఎస్వీ ప్రసాద్, డా.శ్రీకాంత్, డా.ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న వైద్య బృందం

మహారథాన్ని భద్రపరిచిన తితిదే

తిరుమల: శ్రీవారి మహారథానికి తితిదే అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. 'ఆరుబయట మహారథం' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన తితిదే అధికారులు పూర్తిస్థాయిలో భద్రపరుస్తున్నారు. దానికి చుట్టూ ఇనుప రేకులు అమర్చుతున్నారు.



ఇనుప రేకులు బిగిస్తున్న కార్మికులు

క్షతగాత్రుడి మృతి

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదానికి గురై రుయాలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు గురువారం మృతి చెందారు. రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. తనపల్లి క్రాస్ వద్ద బుధవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొంది. అక్కడికక్కడే మంజునాథ్ కుమార్ మృతిచెందగా.. మణి తీవ్ర గాయాలతో రుయా ఆస్పత్రికి చేరారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. శవ పరీక్షలు నిర్వహించి బంధువులకు అప్పగించారు.

తిరుమలలో ఒడిశా వ్యక్తి ..

తిరుమల: తిరుమలలో గుర్తుతెలియని వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందినట్లు టూటౌన్ పీఎస్ సీఐ శ్రీరాముడు తెలిపారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన సంజయ్(52) ఊదేళ్ల కిందట తిరుమలకు చేరుకున్నాడు. స్థానిక మ్యారేజ్ కాంట్రాక్టర్ వద్ద క్యాటరింగ్ పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. కొంతకాలంగా ఆస్తమా వ్యాధితో బాధపడుతున్న ఇతను అనారోగ్యం తీవ్రమై సీఆర్వో వెనుక ఉన్న టెంట్‌లో మృతిచెందాడు. సమాచారం తెలిసిన వారు టూటౌన్ పీఎస్ ఫోన్ నెం.0877-2289031కు తెలియజేయాలన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

తిరుపతి (నగరం): చంద్రగిరి- రేణిగుంట జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల బారినపడి అనేకమంది అమాయకులు మృతిచెందుతున్నారని, నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తనపల్లె కూడలి జాతీయ రహదారిపై సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వంతెనలు, సర్వీస్ రోడ్లు, సబ్‌వేలు, విద్యుత్తు దీపాలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఏటా 60 మంది మృతి చెందుతున్నారని, 300 మంది వరకు గాయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వనాథ్, రాధాకృష్ణ, బండి చలపతి, నదియా, శివ, రవి, పద్మానాభరెడ్డి, కేవై రాజా, మంజుల, శ్రీరాములు, కాళయ్య, వైఎస్‌మణి, మునీశ్వర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసుల్లో ఇద్దరు నిందితులకు జైలు

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: తిరుపతి తూర్పు పోలీసుస్టేషన్ పరిధిలోని బంగారు నగల చోరీ కేసులో ఇద్దరు నిందితులు ఒక్కొక్కరికి నాలుగు నెలల జైలుశిక్ష, రూ.100 జరిమానా విధిస్తూ రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి పల్లపోలు కోటేశ్వరరావు గురువారం తీర్పు వెలువరించినట్లు కోర్టు పోలీసు సురేష్ తెలిపారు. రైల్వేకోడూరు శెట్టిగుంటకు చెందిన మహేష్ మణికంఠ అలియాస్ మణి, నిడదవోలుకు చెందిన షేక్ మొహిద్దీన్ అలీ అలియాస్ చిన్ని నానిలు ఈఏడాది బంగారు, వెండి నగలు చోరీ చేశారు. నిందితులను అరెస్టు చేసి కోర్టుకి అప్పగించగా సాక్ష్యాధారాలతో నిరూపితమైంది.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని నెరబైలు పంచాయతీకి చెందిన యువతి అదృశ్యమైంది. అన్నమయ్య జిల్లా పీలేరులో కంప్యూటర్ క్లాసులు నేర్చుకుంటోంది. ఈ నెల 19న ఇంటి నుంచి పీలేరు వెళ్లిన యువతి ఇంటికి తిరిగి రాలేదని తల్లిదండ్రులు తెలిపారు. ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎర్రిస్వామి తెలిపారు.

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

నారాయణవనం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నారాయణవనం బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అజయ్ ఎంపికైనట్లు పీడీ సదాశివన్ తెలిపారు. గురువారం ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో పుత్తూరులో జరిగిన అండర్-14 కబడ్డీ పోటీలో విద్యార్థి అజయ్ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందాడన్నారు.

ఎంపికైన విద్యార్థి అజయ్

పాకశాస్త్ర కళాశాలను సందర్శించిన విద్యార్థులు

రేణిగుంట, న్యూస్‌టుడే: స్థానిక విమానాశ్రయం వద్ద ఉన్న బీజీఎస్ విజ్‌నాధమ్ పాఠశాలకు చెందిన 75 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాకశాస్త్ర కళాశాలను సందర్శించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ త్రిలోకచందర్ గురువారం తెలిపారు. విద్యార్థులు కళాశాలకు చేరుకుని తమ విద్యార్థులు చేసే వంటకాలను చూశారని, వాటి గురించి అవగాహన కల్పించామని తెలిపారు.



కళాశాల ఎదుట విద్యార్థులు



భోజనం రుచి చూస్తున్న 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసనాయక్

భోజన నాణ్యత తనిఖీ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులు నాణ్యమైన పోషకాహారాన్ని అందించేలా అన్నీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసనాయక్ సూచించారు. పట్టణంలోని ఆర్‌పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు భోజన పంపిణీని పరిశీలించారు. పలువురు విద్యార్థులతో మాట్లాడి భోజన విషయమై ఆరా తీశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాజేశ్వరి, న్యాయవాదులు రాజేశ్వరరావు, రమేష్‌బాబు, శ్రీరాం, ప్రజ్ఞశ్రీ, సింధుతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం తింటున్న సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర

విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ మెనూ ప్రకారం మంచి పౌష్టికాహారం అందించాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. నారాయణవనం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్నం భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ జయరాం నాయక్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: బీఎన్‌కండ్రిగ సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో త్రివిక్రమరావు కోరారు. గురువారం సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపును ఎంపీడీవో పరిశీలించారు. విద్యార్థుల కోసం మూడు రోజులపాటు శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. వీఆర్వో బాలమురళి, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

భూముల పరిశీలన

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు మండలంలో వివిధ సంస్థలకు అవసరమైన భూములను జేసీ శుభంభన్సల్ పరిశీలించారు. శ్రీనివాసపురం సమీపంలో తిరుపతి ఐసెర్‌కి అదనంగా అవసరమైన 30 ఎకరాలతో పాటు చింతలపాళెం సమీపంలోని డీఆర్‌డీవోకి గుర్తించిన 50 ఎకరాలను గురువారం తనిఖీ చేశారు. ఇప్పటికే భూములు గుర్తించి ఉండటంతో రైతుల వివరాలు, వాటి స్థితిగతులను గురించి ఆరాతీశారు. పల్లం రెవెన్యూలో తితిదే ఉద్యోగుల కోసం కేటాయించిన భూముల్లో కొందరి రైతులకు ఇప్పటి వరకు పరిహారం అందకపోవడంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, తహసీల్దార్ భార్గవి పాల్గొన్నారు.



భూములు పరిశీలిస్తున్న జేసీ శుభం భన్సల్, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి

ఇబ్బంది పెడుతున్న ప్రైవేటు సంస్థలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పేదలను మభ్యపెట్టి రుణాలతో ప్రైవేటు ఆర్థిక సంస్థలు మోసాలకు గురిచేయడం పట్ల పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని శివారు ప్రాంతాల్లో ఓ ప్రైవేటు సంస్థ ఎలాంటి హామీ పత్రాలు, అనుమతి పత్రాలు లేకుండా రుణాలు ఇవ్వడం, అధికంగా వడ్డీలు వేసి చెల్లించని పేదల ఇళ్ల గోడలపై తమ ఆస్తులంటూ రాసుకోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.



పుర కార్యాలయ ఆవరణలో మూలకు చేరిన చెత్త తరలింపు వాహనాలు ◆ ట్రాక్టర్ల ద్వారా వ్యర్థాలు తరలిస్తున్న కార్మికులు

వ్యర్థం.. తరలింపు కష్టం

దుస్థితికి చేరిన వాహనాలు



శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:

ప్రముఖ శైవక్షేత్రంగా శ్రీకాళహస్తి ఎంతో ఖ్యాతి గడిస్తోంది. చెత్త రహిత పట్టణం అన్నది కాగితాలకే పరిమితం అవుతోంది. రోడ్లపై చెత్త నిల్వలు కనిపించకుండా చేయాలన్న సంకల్పం ఏళ్ల క్రితందే అయినా అమలులో అడుగడుగునా సంకట పరిస్థితులు తప్పడం లేదు.

తరలింపు కష్టసాధ్యం

గతంలో ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాల గుట్టలు కనిపిస్తుండేవి. ప్రజల్లో వచ్చిన చైతన్యం, స్వచ్ఛభారత్ అమలులో పెరిగిన అవగాహన కారణంగా ఇంటింటా చెత్త సేకరణ జరుగుతోంది. ఆయా వీధులు శుభ్రంగా ఉంటున్నా సేకరించిన వ్యర్థాలు తరలింపు కష్టసాధ్యంగా మారుతోంది. పట్టణ పరిధి విస్తృతం కావడం, అందుకు తగ్గట్టు వ్యర్థాలు తరలించే యంత్రాలు అందుబాటులో లేని కారణంగా ప్రస్తుతం అవస్థలు తప్పడం లేదు.

దుస్థితిలో యంత్రాలు

స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా రూ.లక్షల వ్యయంతో ప్రభుత్వం కాంపాక్టర్‌తో పాటు ట్రాక్టర్లు, ట్రాలీలు, ఇంటింటా చెత్త బుట్టలు అందుబాటులోకి తీసుకొచ్చింది. పట్టణ వ్యాప్తంగా రెండు కాంపాక్టర్ వాహనాలతో చెత్త తొలగింపు జరుగుతూ వచ్చింది. ప్రస్తుతం ఈ రెండింటిలో ఒకటి మాత్రమే పని చేస్తోంది. మరొకటి మర్మతుల కారణంతో మూలకు చేరింది. అలాగే చిన్న కాంపాక్టర్లు కూడా మూలనపడ్డాయి. వీటిని బాగు చేయడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదు.

పట్టణ జనాభా: 97,290	వార్డుల సంఖ్య: 35
రోజువారీ చెత్త నిల్వలు: 62 టన్నులు	
రోజువారీ తొలగింపులు: 45 టన్నులు	

కాంపాక్టర్లు లేక ఇబ్బందులు

కాంపాక్టర్లు లేకపోవడంతో ట్రాక్టర్ల ద్వారా వ్యర్థాలను తొలగించాల్సి వస్తోంది. కాంపాక్టర్ అయితే వ్యర్థాలన్నీ కంప్రెస్ చేయడంతో వీధుల్లో చెత్త పడేది కాదు. ప్రస్తుతం ట్రాక్టర్ల ద్వారా తరలించడం చెత్త కింద పడకుండా అడ్డుగా వలలు ఏర్పాటు చేయకపోవడంతో శుభ్రం చేసిన వీధుల్లో మళ్లీ చెత్త పడుతోంది. దుస్థితికి చేరిన వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా అధికారులు, పాలకులు శ్రద్ధ చూపాల్సి ఉంది.

సమస్యలు రానీయం

చెత్త తరలింపునకు సంబంధించి అన్నీ చర్యలు చేపట్టాం. ఇంటింటా సేకరించిన వ్యర్థాలను నిర్దేశిత సమయంలోపు డంపింగ్ యార్డుకు పంపుతున్నాం. పట్టణ ప్రజలకు సమస్యలు తలెత్తనీయకుండా చర్యలు తీసుకుంటాం.

– గిరికుమార్, పుర కమిషనర్

తాగునీటి పైపులైను మరమ్మతు

నారాయణవనం, న్యూస్‌టుడే: మండలంలోని సుబ్బానాయుడు కండ్రిగలో దెబ్బతిన్న పైపులైనుకు మరమ్మతులు చేశారు. సమస్యపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి మురళి పైపులైనును బాగు చేయించారు.

వీధి దీపాల ఏర్పాటు

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని గంగల కండ్రిగ ఎస్టీ కాలనీలో వీధి దీపాలు వెలగకపోవడంతో 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన ఏఈ రాజ్‌కిరణ్ సిబ్బందితో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేశారు.

పారిశుద్ధ్య పనులు

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలో రెండు రోజులుగా సర్పంచి చిన్నదురైసుధ ప్రత్యేక చర్యలు చేపట్టారు. పీహెచ్‌సీ సమీపంలో రహదారులపైనే చెత్తాచెదారాలు ఉండటంతో 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

రహదారుల బాగు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సత్యవేడులో రహదారుల అధ్వాన పరిస్థితిపై గురువారం 'ఈనాడు'లో 'అసలే దారిద్ర్యం..వర్షాలకు మరింత ఛిద్రం' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన సత్యవేడు మండల తెదేపా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వీకే పరమశివం(బాషా) ఆధ్వర్యంలో రహదారిలో ఏర్పడిన గుంతలను సొంత నిధులతో పూడ్చారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

తొట్టంబేడు: ద్విచక్ర వాహనాన్ని ఇసుక ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో మృతిచెందిన కంచి రాజేంద్ర కుటుంబానికి రూ.50 లక్షల పరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని పలు పార్టీల నేతలు గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ నాయకులు పట్టణంలోని ఏరియా ఆస్పత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

సృజనాత్మకం.. పోటీతత్వం

విద్యార్థుల్లో సృజనాత్మకతతో కూడిన పోటీతత్వం ఎంతో అవసరమని భాస్కరపేట పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం 'ప్రతిభా పాటవ' పోటీలు జరిగాయి. 'ఇంటర్‌నెట్ వాడకం వల్ల లాభాలు-నష్టాలు, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అన్న అంశంపై వ్యాసరచన పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరిచారు. హేమంత్, హనీశ్రీ, త్రివేదలు ప్రతిభ చూపారు. ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుక్మాంగదరెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి



విజేతలతో ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి తదితరులు



పరీక్ష రాస్తున్న విద్యార్థులు



సిబ్బందితో సమీక్షిస్తున్న తనిఖీ బృంద అధికారులు

అన్ని మందులు అందుబాటులో ఉండాలి

నాగలాపురం, న్యూస్‌టుడే: పీహెచ్‌సీలకు అవసరమైన అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు తిరుపతిలో అందుబాటులో ఉన్నాయని డీపీఎం హారిక పేర్కొన్నారు. నాగలాపురం పీహెచ్‌సీని ఆమె తన బృందంతో గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం మందుల వివరాలను తనిఖీ చేసి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌వో నాగేంద్రకుమార్, ప్రకాష్, నరేష్‌బాబు, వైద్యులు పాల్గొన్నారు.

దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమేధా దక్షిణామూర్తికి విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్ సంకల్పపూజలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభయక్షేత్రంలో అన్నదానం

రేణిగుంట: రేణిగుంటలోని అభయ క్షేత్రంలో రష్ ఆస్పత్రి అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం సతీమణి డాక్టర్ సిపాయి శాంతి వర్ధంతిని పురస్కరించుకుని అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేశారు. గురువారం ఆమె 11వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వారి కుమారుడు డాక్టర్ కీర్తిసాగర్‌రెడ్డి, డాక్టర్ సిపాయి మౌనారెడ్డి, పెరుమాల్‌రెడ్డి, డాక్టర్‌బాబు పాల్గొన్నారు.



భోజనాలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, కుటుంబ సభ్యులు

గుంత.. చోదకులకు చింత



శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గుంతల రోడ్లతో వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. పట్టణానికి సమీపంలోని ఎ.ఎం.పుత్తూరు మీదుగా అక్కుర్తికి వెళ్లే మార్గంలో రహదారిపై గుంతలతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై భారీ గుంతల్లో వర్షపు నీరు నిల్వ చేరడంతో మరింత అవస్థలు పడాల్సి వస్తోంది. ఎక్కడ ఏ గుంతలో వాహనాలు నిలబడిపోతాయన్న విషయం తెలియక ఇబ్బందులు పడుతున్నారు.

గుంతలు బాబోయ్.. గుంతలు

నాగలాపురం, న్యూస్‌టుడే: తిరుపతి-చెన్నై జాతీయ రహదారి మార్గమధ్యలోని పుత్తూరు నుంచి ఊత్తుకోట వరకు రహదారి గుంతలు పడి అధ్వానంగా మారింది. గుంతల ధాటికి తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రహదారికి మరమ్మతుల విషయంలో అధికారులు తీవ్ర జాప్యం చేయటంతో నారాయణవనం, కొప్పేడు, పాలమంగళం, నాగలాపురం, బైటకొడియంబేడు, నందనం, సురుటుపల్లిల వద్ద రహదారి దారుణంగా తయారైంది. పాలమంగళం, బైటకొడియంబేడుల వద్ద స్థానికులే ఇదుగో ఇలాంటి సూచికలను ఏర్పాటు చేసి వాహన చోదకులను అప్రమత్తం చేయటానికి చర్యలు తీసుకుంటున్నారు.



చెరివి సింగిల్ రోడ్డుతో ప్రజల అవస్థలు



సత్యవేడు : మండలంలోని చెరివి హీరో పరిశ్రమ నుంచి శ్రీసిటీకి వెళ్లే ప్రధాన మార్గం, గ్రామాలకు వెళ్లే రోడ్డు సింగిల్ రోడ్డు కావడంతో కార్మికులు, ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. వైకాపా హయాంలో స్థానికులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. ప్రధానంగా చెరివి హీరో పరిశ్రమ నుంచి చెరివి నాలుగు రోడ్డు కూడలి వరకు సుమారు కిలోమీటరు వరకు అటవీ ప్రాంతం పరిధిలో ఉండటంతో డబుల్ రోడ్డుకు ఇప్పటి వరకు నోచుకోలేదు. శ్రీసిటీకి వెళ్లే ద్విచక్ర వాహన దారులు, ఆటోలు, శ్రీసిటీ బస్సులు ఈ మార్గం గుండా ప్రయాణించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

● **సీపీఎం మండల కార్యదర్శిగా మురుగేశన్..** నాగలాపురం: నాగలాపురం సీపీఎం మండల కార్యదర్శిగా మురుగేశన్‌ను ఎంపిక చేసినట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్దన్ పేర్కొన్నారు. స్థానిక ఇందిరానగర్‌లో గురువారం నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు అముద, రమేష్, దినమణి, సుబ్బమ్మ పాల్గొన్నారు.

● **ముక్కంటిని దర్శించుకున్న దిల్‌రాజు..** శ్రీకాళహస్తి: తెలుగు సినీ నిర్మాత దిల్ రాజు కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. గురువారం స్వామి దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు, తెదేపా నేతలు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ఏఈవో సతీష్‌మల్లి, ఏపీఆర్వో రవి, మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

● **పొదుపుతోనే ఆర్థిక ప్రగతి..** ఏర్పేడు: సంపాదనలో కొంత భాగం పొదుపు చేసుకోవడం అలవాటుగా మార్చుకోవడంతో సులభతరంగా ఆర్థిక ప్రగతిని సాధించవచ్చునని డీసీసీ బ్యాంకు నోడల్ అధికారి సురేష్‌బాబు తెలిపారు. మండలంలోని నాగంపల్లి సమీపంలో ఎస్‌ఓఎస్ బాలల గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. బ్యాంకు మేనేజరు తేజస్వీ, రమేష్, సత్యనారాయణ, మునిరత్నం పాల్గొన్నారు.

● **దుకాణాలకు అనుమతీయవద్దు..** శ్రీకాళహస్తి: జూనియర్ కళాశాల ఆవరణలో టపాసుల దుకాణాలకు అనుమతి ఇవ్వొద్దంటూ విద్యార్థులు ధ్వజమెత్తారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణ వద్ద గురువారం పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నేతృత్వంలో నిరసన చేపట్టారు. శ్రీకాళహస్తి: పట్టణంలోని పాత బస్టాండు కూడలిలో మద్య దుకాణం ఏర్పాటు చేయద్దంటూ అక్కడి మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై గురువారం ఎక్సైజ్ శాఖ వలయాధికారిణి లావణ్యకు వినతి పత్రాన్ని అందజేశారు.



హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు (పాతచిత్రం)

హెచ్చరికలతో మాకు పనేంటి..!

☛ ఆక్రమించి సాగుకు సిద్ధం ☛ చోద్యం చూస్తున్న అధికారులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు పెట్టి చేతులు దులుపుకోవడం రెవెన్యూ అధికార యంత్రాంగానికి రివాజుగా మారింది. వాటిని ఏ మాత్రం లెక్క-చేయకుండా ఆక్రమించడం ఆక్రమణదారులకూ అలవాటైంది. మండలంలోని చిన్నపాండూరులోని శోత్రియ భూముల్లో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి తమ పని అయిపోయినట్లు చేతులు దులుపుకోవడం, ఆక్రమణదారులు యధాతథంగా ఆ భూములను ఆక్రమించి సాగు చేయడం ఓ ఆనవాయితీగా వస్తోంది. తాజాగా శోత్రియ భూములను మళ్లీ ఆక్రమించడం చర్చనీయంగా మారింది.

మాటలు ప్రకటనలకే..

శోత్రియ భూముల్లో ప్రవేశిస్తే చర్యలు తీసుకుంటాం అనే మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. తాజాగా ఇక్కడ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డుకు సమీపంలోనే ఆక్రమణ దారులు రెవెన్యూ ఆదేశాలను భేఖాతరు చేస్తూ.. ట్రాక్టరుతో దుక్కిదున్ని సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. స్థానికంగా పనిచేసే రెవెన్యూ సిబ్బంది అండతోనే ఆక్రమణలు సాగుతున్నాయని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నా.. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వారి తీరుపై స్థానిక ప్రజల్లో ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

కొద్దికొద్దిగా ఆక్రమిస్తూ..

ఈ భూములను ఏపీఐఐసీకి కేటాయించి పారిశ్రామికవాడను ఏర్పాటు చేసేందుకు ఓ వైపు ప్రభుత్వం యత్నిస్తుంటే.. ఇక్కడి అధికారులు మాత్రం ఆక్రమణదారులకు అండగా నిలవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొలి నుంచే ఆక్రమణదారులు 1065 ఎకరాల శోత్రియ భూములను కొద్దికొద్దిగా ఆక్రమిస్తూ వచ్చారు. దీనిపై పత్రికల్లో కథనాలు వచ్చిన సమయంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం.. తర్వాత పరిస్థితి యథావిధిగా ఉంటోంది. దీనిపై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



శోత్రియ భూముల్లో దుక్కి దున్నుతున్న ట్రాక్టరు

నిఘా పెంచుతాం

శోత్రియ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశాం. భూముల్లో దుక్కిదున్ని చదును చేశారనే సమాచారం వచ్చింది. ట్రాక్టరును సీజ్ చేయాలని వీఆర్వోను ఆదేశించాం. నిఘా పెంచుతాం.

- రాజశేఖర్, తహసీల్దారు

సహకారంతోనే రాష్ట్రస్థాయి గుర్తింపు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తి అసెంబ్లీ రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో ఉండటం ఎంతో ఆనందకరమని భాజపా రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అన్నారు. పట్టణంలోని శ్రీసరస్వతి ఆడిటోరియంలో గురువారం పార్టీ శ్రేణుల అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆనంద్ మాట్లాడారు.



మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్

లారీ,కారు ఢీ

ఏర్పేడు, న్యూస్‌టుడే: కారును లారీ ఢీకొట్టడంతో ఇద్దరు గాయపడిన ఘటన బుధవారం రేణిగుంట-నాయుడుపేట ప్రధాన రహదారిపై మేర్లపాక సమీపంలో జరిగింది. బెంగళూరుకు చెందిన మోహన్‌రాజు, రాజన్న గాయపడ్డారు. వీరు కారులో శ్రీకాళహస్తీశ్వరాలయం దర్శనానికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఓ లారీ ఢీకొట్టింది. కుటుంబ సభ్యుడు మోనీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ జయచంద్ర తెలిపారు.

గ్రామసభకు వినతులు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: మండలంలోని మామిడిగుంటలో తహసీల్దార్ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. భూముల రీసర్వేలలో చోటు చేసుకున్న భూ సమస్యలు, అభ్యంతరాలను రైతులు వినతుల ద్వారా తహసీల్దార్‌కు సమర్పించారు.

గొర్రెల సహకార సంఘం మాజీ సభ్యుడి మృతి

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణంపల్లికి చెందిన గొర్రెల సహకార సంఘం జిల్లా మాజీ సభ్యుడు లక్ష్మయ్య మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈయన గురువారం గ్రామంలోని నివాసంలో మృతి చెందారు. తెదేపా నాయకులు కృష్ణంపల్లికి చేరుకుని లక్ష్మయ్య మృతదేహానికి నివాళి అర్పించారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయిన కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొని పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటన శ్రీకాళహస్తి-తడ రహదారి అరిగిలకండ్రిగ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. తమిళనాడులోని ఆరంబాకంకు చెందిన ముగ్గురు ప్రయాణికులు కారులో శ్రీకాళహస్తి వైపు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కారులోని ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి.

భర్త హత్య కేసులో అరెస్టు

రేణిగుంట, న్యూస్‌టుడే: భర్తను హత్య చేసిన కేసులో భార్యను పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. చెంగారెడ్డిపల్లెలో కాపురం ఉంటున్న ఈశ్వరయ్య మద్యానికి బానిసై భార్యాపిల్లలను వేధించేవాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మద్యం మత్తులో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. క్షణికావేశంలో రాయితో భర్తను కొట్టినట్లు తెలిపారు. నిందితురాలిని గురువారం కోర్టుకు హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు అర్బన్ సీఐ శరత్ చంద్ర తెలిపారు.

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 30 నుంచి రూ. 50 వరకు

రెండో రకం: కిలో రూ. 20 నుంచి రూ. 30 వరకు

నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యమివ్వాలి

పెళ్లకూరు, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం తెదేపా నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని ఆ పార్టీ నేత కొండేపాటి గంగాప్రసాద్‌ని తెదేపా నేతలు కోరారు. సూళ్లూరుపేటలో గురువారం ఆయన్ను కలిసిన నేతలు పార్టీలో కష్టపడ్డ వారి వివరాలు అందజేశారు. అనంతరం పార్టీ స్థితిగతులపై చర్చించారు. స్వర్ణముఖి ఆనకట్ట ఛైర్మన్ పేరం రమేష్‌నాయుడు, వేలూరు మురళీకృష్ణారెడ్డి, గోపాలరెడ్డి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

శాస్త్రీయ పద్ధతిలో కూరగాయల సాగు

వెంకటగిరి, న్యూస్‌టుడే: రైతులు శాస్త్రీయ పద్ధతిలో కూరగాయల సాగు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. కేవీకేలో గురువారం రైతులకు కూరగాయల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు మిరప, వంగ, టమాటా, బంతినారు అందించారు. శాస్త్రవేత్తలు విజయశ్రీ, తిరుపాల్, నాగార్జునరెడ్డి, రాజీవన తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్	132
లేయర్	110
బ్రాయిలర్స్	236
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	262
లేయర్ మాంసం	187

ప్రతిభ చాటి.. విజేతలుగా నిలిచి



విజేతలకు బహుమతులు అందించిన పాఠశాల యాజమాన్యం



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణంలోని ప్రాస్‌ఫర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'ఇంటర్నెట్ వల్ల కలిగే లాభనష్టాలు- విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరిగాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విజేతలు జోయల్, చరిత్‌కుమార్‌రెడ్డి, కె.బిందుశ్రీవాసవికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆంటోని, ఉపాధ్యాయులు హర్షిణి, హెస్సిబా, సంధ్య, సుధా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గంగాప్రసాద్‌పై ఆరోపణలు హాస్యాస్పదం



సమావేశంలో ఎమ్మెల్యే విజయశ్రీ, తెదేపా నేతలు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: తెదేపా నేత కొండేపాటి గంగాప్రసాద్‌పై ఎన్‌డీసీసీబీ మాజీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, వాటిని ఖండిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. సూళ్లూరుపేటలోని గంగాప్రసాద్ ఇంట్లో గురువారం ఆమెతోపాటు తెదేపా నేతలు మీడియాతో మాట్లాడారు. తెదేపా నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, మాధవనాయుడు, నెలవల రాజేష్, కొక్కు, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు. **నాయుడుపేట:** పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామంలో రాజకీయ లబ్ధి కోసం శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న కామిరెడ్డిని పోలీసులు కట్టడి చేయాలని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. గురువారం ఆయన నాయుడుపేట అగ్రహారపేటలో తన నివాసంలో తెదేపా నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. చిల్లకూరులో జరిగిన వివాదాలకు పార్టీ నేత గంగాప్రసాద్‌కు ఎలాంటి సంబంధం లేకున్నా ఆయనపై అసత్య విమర్శలు చేశారన్నారు. **పెళ్లకూరు:** 'చిల్లకూరులో మృతి చెందిన చెంచయ్య నీ ఆత్మహత్యలకు బలైంది నిజం కాదా..' అంటూ కామిరెడ్డిపై తెదేపా నేత పేరం మధునాయుడు మండిపడ్డారు.

గూడూరు-రాజంపేట రోడ్డుకు మోక్షం

☛ డీపీఆర్‌లకు రూ.3.75 కోట్లు

☛ 150 కి.మీ మేర విస్తరణ



గూడూరు-రాజంపేట రహదారి

గూడూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర రహదారిగా ఉన్న గూడూరు-రాజంపేట రహదారి విస్తరణకు అడుగులు పడ్డాయి. నవ్యాంధ్రలో తెదేపా ప్రభుత్వంలో ప్రతిపాదిత రోడ్డు విస్తరణ పనులు వైకాపా ఐదేళ్ల పాలనలో అడుగు ముందుకు పడలేదు. తాజాగా కూటమి అధికారంలోకి రాగానే ఆ పనుల ప్రక్రియ మళ్లీ మొదలు పెట్టింది. అంచనాల సవరింపు.. ఫీజుబులిటీ నివేదించడం కోసం తాజాగా ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఏడు ప్యాకేజీలుగా 1307 కి.మీలకు రూ.32.69 కోట్లు విడుదల చేసింది.

గూడూరు-రాజంపేట 76.50 కి.మీ కాగా డబుల్ లైన్ 10 మీటర్ల విస్తీర్ణంతో గతంలో రూ.420 కోట్లతో అంచనాలు చేపట్టారు. ఇదే మార్గం అనుసంధానంగా పేపుల్లి-బనగానపల్లి మరో 75 కి.మీ రహదారి విస్తరించాల్సి ఉంది. ఈ రెండు రోడ్లు ఒకే ప్యాకేజీగా విస్తరించాలని నిర్ణయించారు. ఇలా మొత్తంగా ఇటు తిరుపతి, కడప, కర్నూలు జిల్లాలకు అనుసంధానం పెరగనుంది. కొత్తగా ఏర్పాటయ్యే దుగరాజపట్నం పోర్టుతోపాటు కడప జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలకు అనుసంధాన మార్గంగా ఉంటోందన్న ఆలోచన కాగా వైకాపా పూర్తిగా పక్కన పడేసింది. కేంద్రం ఇండియా ఇన్‌ఫ్రా ప్రాజెక్టు డెవలప్‌మెంట్ ఫండ్(ఐఐపీడీఎఫ్) కింద వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇస్తోంది.

పీపీపీ విధానంలో అభివృద్ధి

కన్సల్టెన్సీ సర్వీసు ద్వారా సాంకేతిక, ఆర్థికంగా ఫీజుబులిటీ స్టడీ చేయడం, సవివర నివేదిక ఇవ్వడానికి ప్రభుత్వం ఉత్వర్వులు ఇచ్చింది. గూడూరు నుంచి రాజంపేట, పేపుల్లి- బనగానపల్లి రెండు రాష్ట్ర రహదారులు కాగా వీటిని పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేయనున్నారు. ఇలా నాలుగు వరుసలు నిర్మాణం చేయాల్సి ఉంది. పెరుగుతున్న ప్రజా రవాణాతోపాటు, సరకు రవాణాలకు వీలుగా దీనిని తీర్చిదిద్దాల్సి ఉంది.

టోల్ నిర్వహణకు అవకాశం

ప్రభుత్వం, ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో నిర్మించే రహదారి టోల్ నిర్వహించే అవకాశం ఉంటుంది. రహదారి విస్తరణ చేపట్టిన గుత్తేదారు సంస్థ నిర్మించి నిర్వహించి అప్పగించాల్సి ఉంటుంది. ఇలా పెట్టుబడిని రాబట్టేందుకు సదరు సంస్థకు రోడ్డు నిర్వహణ హక్కు ఉంటుంది. ఇలా ఎన్నేళ్ల నిర్వహణ చేపట్టాలి తదితర వివరాలు ఎంపిక చేసే కన్సల్టెన్సీ నివేదిస్తోంది. తదుపరి ప్రభుత్వ దృష్టికి వెళ్లి తదనంతరం టెండర్లు పిలిచే అవకాశం ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు : 85002 02046 | నాయుడుపేట: 80085 73970 | సూళ్లూరుపేట: 96188 78782 | వెంకటగిరి : 80085 73966 | సమయం 10 AM TO 1 PM

డక్కిలి, న్యూస్‌టుడే:

సమస్య: డక్కిలి బీసీ బాలుర వసతిగృహంలో గదులన్నీ అధ్వానంగా ఉన్నాయి. కిటికీలకు తలుపులు పూర్తిగా ఊడిపోవడంతో గోతాములు కట్టి మూసేశారు. వర్షానికి గదులు ఉరుస్తున్నాయి. **-విద్యార్థులు**

సమాధానం: మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పనులు ప్రారంభిస్తాం.

-వెంకటేష్, వసతిగృహ అధికారి

విద్యుత్ దీపాల మరమ్మతు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక భరత్‌నగర్ వద్ద సెంట్రల్ లైటింగ్ దీపాలకు పురపాలక సిబ్బంది మరమ్మతులు చేశారు. ఇక్కడి మలుపులో దీపాలు వెలగకపోవడంతో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించారు.

స్పందనకు వందనం

కంపచెట్ల తొలగింపు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: మన్నూరు మిట్టకు వెళ్లే తారు రోడ్డుపై గ్రామ సచివాలయం ఆధ్వర్యాన కూలీలతో కంప చెట్లను తొలగించారు. 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ప్రచురితమైన వార్తకు స్పందించి వెంకటగిరి- గూడూరు రహదారి నుంచి వెళ్లే ఈ రోడ్డుపై అడ్డంగా వాలిన కంపను తొలగించడంతో వాహన చోదకులకు ఊరటలభించింది.

రాష్ట్రంలో రైతు ప్రభుత్వం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రైతు ప్రభుత్వం కొలువుదీరిందని ఎమ్మెల్యే విజయశ్రీ పేర్కొన్నారు. మండలంలో కొద్ది రోజుల కిందట కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు గురువారం ఆమె రాయితీపై విత్తనాలు పంపిణీ చేశారు. ఏడీఏ అనిత, పట్టణ తెదేపా అధ్యక్షుడు ఆకుతోట రమేష్, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ దువ్వూరు ఆనంద్‌రెడ్డి ఏఓ కిషోర్, మండల పార్టీ అధ్యక్షుడు కొక్కు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల సంఖ్య పెంపుతోపాటు నాయీ బ్రాహ్మణులు, బ్రాహ్మణులకు స్థానం కల్పించడంపై సూళ్లూరుపేటలో తెదేపా నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విజయశ్రీ ఇంటి వద్ద నాయీ బ్రాహ్మణులు, తెదేపా నేతలు సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

గూడూరు పట్టణం: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా, బలోపేతమే లక్ష్యంగా నాయకులు కష్టపడి పని చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలగురువం బాబు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులతో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. భాజపా దేశాన్ని సర్వనాశనం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, రామకృష్ణారావు, సతీష్, శ్రీనివాసులు, రాధయ్యగౌడ్, గౌస్‌బాషా, రమాదేవి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా బస్ షెల్టర్లు



కోట మండలం విద్యానగర్‌లో బస్సు షెల్టర్లు దుస్థితిలో ఉన్నాయి. విద్యానగర్‌లో 25 ఏళ్ల క్రితం దాతల సాయంతో నిర్మించిన 4 బస్సుషెల్టర్లు వేచి ఉండేందుకు వీలులేకుండా ఉన్నాయి. వీటి కిందే కాలువలు నిర్మించారు. చిన్నపాటి వర్షానికే మురుగు నిలుస్తోంది. అక్కడ నిల్చోలేక బస్సు కోసం నిరీక్షించే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పరిశీలించి వినియోగంలోకి తెస్తామని పంచాయతీ అధికారులు అన్నారు. **- న్యూస్‌టుడే, కోట**

జల్‌జీవన్‌లో అవకతవకలపై సమగ్ర విచారణ

వాకాడు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో వాకాడు మండలంలో జల్‌జీవన్ మిషన్‌లో భారీగా అవకతవకలు జరిగాయని.. వీటిపై అధికారులతో సమగ్ర విచారణ చేయిస్తామని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. వాకాడు, ముట్టెంబాక, దుగరాజపట్నం పాఠశాలలో గ్రామాల్లో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. తహసీల్దార్ రామయ్య, ఎంపీడీవో అన్నపూర్ణయ్య, తెదేపా నేతలు మధురెడ్డి, కృష్ణమూర్తి, విజయశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సునీల్‌కుమార్ తదితరులు

పోలీసుల త్యాగాలు మరువలేం

వెంకటగిరి, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేమని సీఐ వెంకటరమణ అన్నారు. అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకుని జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థినులతో కలిసి పోలీసులు గురువారం పట్టణ వీధుల్లో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఎస్సై సుబ్బారావు పాల్గొన్నారు. **నాయుడుపేట పట్టణం:** సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 52 మంది యువకుల నుంచి నెల్లూరు గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రక్తం సేకరించారు. డీఎస్పీ చెంచుబాబు, సీఐ బాబి, సంగమేశ్వరరావు, నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి, దొరవారిసత్రం ఎస్సైలు పాల్గొన్నారు.



వెంకటగిరి: కొవ్వొత్తుల ర్యాలీలో పోలీసులు

అదుపు తప్పితే అంతే



శిరసనంబేడు సబ్‌స్టేషన్ వద్ద రోడ్డు దుస్థితి ఇది. ఈ మార్గం అతి భారీ వాహనాల వల్ల గుల్లయ్యింది. సామర్థ్యం మించి మట్టి, గ్రావెల్, కంకర, స్టీల్ లారీలు పెద్దఎత్తున రాకపోకలు చేస్తున్నాయి. వీటిని నియంత్రించకపోవడంతో 4 కి.మీ రహదారి ధ్వంసమైంది. వర్షాల వల్ల ముందుకు కదల్లేని పరిస్థితి కాగా ద్విచక్ర వాహనదారు అదుపు తప్పితే అంతే సంగతన్నట్లు ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. **- న్యూస్‌టుడే, పెళ్లకూరు**

దూరవిద్య ద్వారా చదువు అందించాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: దూరవిద్య ద్వారా నిరక్షరాస్యులతో పది, ఇంటర్ పూర్తి చేయించేలా కృషి చేయాలని ఏపీవోఎస్ఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ నాగేంద్ర తెలిపారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ గూడూరు డివిజన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఎస్పీ సుబ్బరాయుడుకు వినతిపత్రమిస్తున్న న్యాయవాదులు

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మనాయుడుపై చర్యలు తీసుకోవాలంటూ స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం తిరుపతిలో ఎస్పీని కలిసి వినతిపత్రమిచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ న్యాయవాది కె.ధర్మప్రసాద్‌పై ఎస్సై అనుచితంగా ప్రవర్తించి, ఠాణా నుంచి బయటకు కానిస్టేబుళ్ల ద్వారా గెంటివేయడం సరికాదన్నారు. సివిల్ వివాదంలో న్యాయవాదిని ఠాణాకు పిలవడమే కాకుండా, అనుచితంగా ప్రవర్తించి, దూషించడం సబబుకాదని ఎస్పీకి వివరించారు. ఎస్సైపై చర్యలు తీసుకునే వరకు విధులు బహిష్కరించి, నిరసన తెలుపుతామన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సత్కారం

వాకాడు: ముట్టెంబాక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసులుకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అధికారులు అందించారు. దీంతో గురువారం ఆయన్ను కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్‌తోపాటు గ్రామస్థులు ఘనంగా సత్కరించారు.

జయంపులో సమస్యల జాతర

☛ కాలువల్లో పారని మురుగు

☛ అధ్వానంగా పారిశుద్ధ్య పనులు



కంప చెట్ల మధ్య జగనన్న లేఅవుట్

జయంపు(బాలాయపల్లి), న్యూస్‌టుడే: రెండున్నర దశాబ్దాలకు పూర్వమే ఆ గ్రామ పంచాయతీ ఉత్తమ అవార్డులు సొంతం చేసుకుంది. ఓటర్లు, జనాభాలో మండలానికే ప్రథమ స్థానం. ఒకరకంగా వసతుల రిత్యానూ గ్రామ నడిబొడ్డులో బ్రిటిష్ కాలం నుంచి రైల్వేస్టేషన్, కొంతకాలంగా విద్యుత్ ఉప కేంద్రం, పశువైద్య ఉపకేంద్రం ఇంకా అనేక ప్రభుత్వ కార్యాలయాలకు నోచుకున్న గ్రామం. కానీ నేడు అనేక సమస్యలతో సతమతమవుతోంది. చివరకు నాడు నిర్మించిన మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదంటే పరిస్థితిని అవగతం చేసుకోవచ్చు. పాతికేళ్ల క్రితమే అప్పటి సర్పంచి వెందోటి మధుసూదనరెడ్డి ఆధ్వర్యాన గ్రామంలో అనేక వీధులు సిమెంటు రోడ్లు, ఇతర డ్రైన్ల సదుపాయాలకు నోచుకున్నాయి. అభివృద్ధిలో ఉత్తమంగా నిలిచిన పంచాయతీ నేడు కనీస పారిశుద్ధ్య పనులకూ కరవుగా మారింది. ఇదీ మండలంలోని జయంపు దుస్థితి.

❖ గ్రామ నడిబొడ్డులో ఉన్న గాంధీ విగ్రహం నుంచి ఉన్నత పాఠశాల కూడలి వరకు ఉండే కాలువల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పేరుకున్నాయి. రైల్వే స్టేషన్ పడమటి కాలనీలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. దుర్వాసనతో పాటు దోమల ఉద్ధృతి ఎక్కువైంది. బీఎస్ఎన్ఎల్ పాత కార్యాలయ పక్క వీధిలో చినుకుపడితే నడవాలన్నా బురద సమస్యతో ఇబ్బందిగా మారింది. విద్యుత్ స్తంభాలకు పలుచోట్ల ఎల్ఈడీ దీపాలు పగటి పూట వెలుగులు ఆపే సదుపాయం కల్పించక రాత్రింబవళ్లు పనిచేయడం వాటి వంతుగా మారింది. దీంతో కొన్ని చోట్ల ఈ దీపాలు పాడైపోయాయి. పలు వీధులు మట్టి రోడ్లుగానే దర్శనమిస్తున్నాయి.



గాంధీ బొమ్మ వీధిలో వ్యర్థాలతో నిండిన కాలువలు

ఒక్క ఇల్లూ కట్టలేదు

వైకాపా ప్రభుత్వం జగనన్న లేఅవుట్ పేరుతో గొల్లపల్లి, వెందోడు, గొట్టికాడు రహదారులు కలిసే నాలుగు రోడ్ల కూడలిలో ఆర్భాటంగా ప్రారంభోత్సవాలు చేశారు. భారీ వ్యయంతో మట్టి రోడ్లు నిర్మించి సొమ్ము చేసుకున్నారు. దీనికితోడు వీధి దీపాలు అడుగడుగునా వేసి ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెట్టారు. ఆ లేఅవుట్లలో ఒక్క ఇల్లూ కట్టిన పాపాన పోక నేడు కంపచెట్ల మధ్య కొట్టుమిట్టాడుతోంది. గ్రామ సచివాలయ భవనమూ ఆఖరి దశ పనులతో ఆగిపోయి వృథాగా దర్శనమిస్తోంది. మూత పడిన హాస్టల్ భవనంలోనే సచివాలయాన్ని కొనసాగిస్తున్న పరిస్థితి.



మొహిలేరమ్మ గుడి వీధిలో పగలూ ఎల్ఈడీ వెలుగు

పూడిక తీయిస్తాం

మినీ జేసీబీని మండలంలో అందుబాటులో ఉంచాం. ప్రస్తుతం హస్తకావేరి పంచాయతీలో కాలువలు చక్కబెట్టడం వంటి పనులు సాగిస్తున్నారు. అక్కడ్నుంచి జయంపునకు పంపి నాలుగు రోజులు పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపడతాం. వీధి దీపాల పరంగా వెలగని వాటిని గుర్తించి కొత్తవి అమర్చడానికి ప్రభుత్వం నివేదికలు అడిగింది. పగలు వెలిగే వాటిని నియంత్రించే చర్యలూ తీసుకుంటాం.

- వెంకటరమణ, డీఎల్పీవో, గూడూరు

పొలాల ముంపు నివారణ చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

వాకాడు, న్యూస్‌టుడే: గత ఏడాది వైకాపా పాలనలో నాయుడుపేట-దుగరాజపట్నం రోడ్డు మార్గంలో చేసిన ఎఫ్‌డీఆర్ పనుల్లో నాణ్యత లేకపోవడంతో తూములు పూడిపోయి వరదలకు మండలంలోని దుగరాజపట్నం, కొత్తూరు రైతుల పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి. దాంతో రైతుల ఆవేదనపై ఈ నెల 1వ తేదీన 'హడావుడి నిర్మాణాలు.. నాణ్యతా లోపాలు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన ర.భ ఈఈ రామాంజనేయులు వెంటనే రోడ్డుపై అదనంగా తూములను ఏర్పాటు చేశారు. తూముల ద్వారా వరద సాఫీగా పారుతుండటంతో రైతులు సంతోషిస్తున్నారు.

కామిరెడ్డిపై తెదేపా ఫిర్యాదు

పెళ్లకూరు, న్యూస్‌టుడే: చెంచయ్య మృతదేహాన్ని ఎన్‌డీసీసీబీ మాజీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సర్పంచి హరిబాబురెడ్డిలు ఘటనా స్థలం నుంచి రోడ్డుమీదకు తీసుకురావడంపై అనుమానాలున్నట్లు తెదేపా నేతలు కృష్ణయ్య, నాగేంద్రరెడ్డి, రమేష్‌నాయుడు ఆరోపించారు. పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడంలో ఆంత్యరం ఏమిటని, వారిపై కేసు నమోదు చేయాలని పెళ్లకూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు.

లోకేష్‌నాయుడుకి సత్యనారాయణరెడ్డి బెదిరింపు

పెళ్లకూరు మండలం పునబాకకు చెందిన తెదేపా నాయకుడు లోకేష్‌నాయుడిని బెదిరిస్తున్న ఆడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇటీవల లోకేష్‌కు రావాల్సిన బకాయి విషయమై నిలదీయడంతో కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి రెచ్చిపోయి తీవ్రంగా దూషించారు.

సిద్ధాగుంటలో మళ్లీ భూ ఆక్రమణలు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: సిద్ధాగుంట గ్రామ ప్రభుత్వ పొలాలను గురువారం ఆక్రమించే ప్రయత్నాలు చేశారు. వెంకటగిరి పుర పరిధిలోని ఒకరిద్దరు పొక్లెయినర్లను రప్పించి చెట్టూ పుట్టా తొలగించడాన్ని గుర్తించిన గ్రామస్థులు సమాచారాన్ని రెవెన్యూ శాఖకు చేరవేశారు. అధికారులు యంత్రాలను అక్కడ్నుంచి పంపేశారు. ఇటీవల గ్రామ మేత పోరంబోకు భూములను పలువురు ఆక్రమించేందుకు చెట్టూ పుట్టా తొలగించడం తెలిసిందే. ఇది 'ఈనాడు'లో ప్రచురితమవడంతో ఈ పొలాలు ప్రభుత్వ పరిధిలోనివని అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టి వదిలేశారు. అయితే బస్ షెల్టర్‌కు సమీపంలో విలువైన భూములను కొందరు సాగుచేస్తున్నా చర్యల్లేవని అధికారుల తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఐదు మట్టి టిప్పర్ల స్వాధీనం

కోట, న్యూస్‌టుడే: కోట మండలం చంద్రశేఖరపురం సమీపంలో రోడ్డు పనుల నిమిత్తం గ్రావెల్, మట్టి తరలిస్తున్న ఐదు టిప్పర్లను గనులశాఖ జేడీ ఆధ్వర్యాన దాడులు చేసి పట్టుకున్నారు. అనంతరం రాయల్టీ చెల్లించడంతో టిప్పర్లను పంపేశామని ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

మళ్లీ శవ పరీక్ష

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: చిట్టమూరు మండలంలోని కోగిలి గ్రామంలోని రొయ్యల గుంట వద్ద పని చేస్తున్న చెంచుకృష్ణయ్య(32) నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. కృష్ణయ్య మృతిపై యానాదుల సంక్షేమ సంఘం నాయకులు అనుమానాలు వ్యక్తం చేయడంతో గురువారం పట్టణంలోని శ్మశానవాటిక వద్ద రెవెన్యూ అధికారులు, పోలీసులు ఆధ్వర్యంలో మృతదేహాన్ని బయటకు తీసి వైద్యులు మళ్లీ శవపరీక్షలు నిర్వహించారు. తహసీల్దార్ చంద్రశేఖర్, చిట్టమూరు ఎస్సై చినబలరామయ్య, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంచలయ్య, నాయకులు మల్లికార్జున, ఉషా తదితరులు ఉన్నారు.

పిచ్చి కుక్క దాడిలో ఇద్దరికి గాయాలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: తహసీల్దార్ కార్యాలయం వద్ద పిచ్చికుక్క స్వైర విహారం చేయడంతో ఇద్దరికి గాయాలైన ఘటన గురువారం చోటుచేసుకుంది. తహసీల్దార్ కారు డ్రైవర్, అటెండర్‌ను కుక్క గాయపర్చడంతో చికిత్స నిమిత్తం ప్రాంతీయ వైద్యశాలకు వెళ్లారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలు భయంతో పరుగులు తీశారు. పట్టణంలో కుక్కల బెడద అధికంగా ఉన్నా పురపాలక అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్టు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పుదూరు గ్రామానికి చెందిన తూనికాల గురవయ్యను పోలీసులు హత్యాయత్నం కేసులో అరెస్టు చేశారు. గురువారం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండు విధించారు. రెండు రోజుల క్రితం పుదూరు గ్రామానికి చెందిన గురుశేఖర్‌ను గురవయ్య బీరు సీసాతో దాడి చేసిన సంగతి తెలిసిందే.

యువతి ఆచూకీ లభ్యం

తడ, న్యూస్‌టుడే: కారూరు గ్రామానికి చెందిన యువతి ఆచూకీ లభ్యమైంది. ఈనెల 18న తల్లి తిట్టిందన్న కోపంతో తమిళనాడు పరిధిలోని అమ్మమ్మ ఇంటికి వెళ్లింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన తడ పోలీసులు యువతిని గుర్తించారు. గురువారం తహసీల్దారు శరత్‌బాబు ఎదుట యువతిని తల్లిదండ్రులకు అప్పగించారు.

నిర్మాణం నిలిపివేత

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: చెరువుల వద్ద బఫర్‌జోన్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని జలవనరులశాఖ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని జాతీయ రహదారి వద్ద చేపట్టిన ఓ నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో గురువారం యంత్రం సాయంతో గుంతలను పూడ్చివేశారు.

అద్దెలు తగ్గించండి సార్

కోట, న్యూస్‌టుడే: కోట పంచాయతీ పరిధిలోని 25 అద్దె దుకాణాల అద్దె గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకోవడం దారుణమని గురువారం వ్యాపారులు నిరసన తెలిపారు. న్యాయమైన అద్దె నిర్ణయించి చిన్న వ్యాపారులను కాపాడాలని కోరారు. ఈ విషయమై తాము ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, కలెక్టర్, జిల్లా అధికారులకు విన్నవించామని చెప్పారు.

తపాలా ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

గూడూరు పట్టణం: గ్రామీణ తపాలా ఉద్యోగులపై లక్ష్యాలను పూర్తి చేయాలని ఉన్నతాధికారుల వేధింపులు ఆపాలని ఎన్ఎఫ్‌పీఈ నాయకులు డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. నాయకులు సుధాకర్‌రాజు, నజీముద్దీన్, చంద్రశేఖర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ఆబాకలో గురువారం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాల వారు ఠాణాకు వచ్చి పరస్పరం ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారిస్తున్నారు.

కత్తితో బెదిరించి.. నగదు అపహరణ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణ సమీపాన చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై కత్తితో బెదిరించి, నగదు అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. మన్నారుపోలూరుకు చెందిన ఆవుల నాగార్జున, సాయికుమార్ బుధవారం రాత్రి కోటపోలూరులో జరిగిన బంధువుల కార్యానికి వెళ్లి వస్తూ.. సూళ్లూరుపేట బైపాస్ రోడ్డులో మద్యం కోసం ఆగారు. ఆ సమయంలో మద్యం దుకాణం మూసేసి ఉంది. సమీపాన సూళ్లూరుపేటకు చెందిన టెంకాయల రాజేష్ వారి వద్దకు వచ్చి, మద్యం తన వద్ద ఉందని, బీరు సీసా రూ.300 అని చెప్పాడు. ఇరువురు కలిసి మూడు సీసాలకు రూ.850లు ఇచ్చారు. తనతో వస్తే ఇస్తానని చెప్పి, వారిని రహదారి పక్కన చెట్లలోకి తీసుకెళ్లి, కత్తితో బెదిరించి, మీ దగ్గర ఉన్న నగదు ఇవ్వాలని బెదిరించాడు. చేసేదిలేక సాయికుమార్ రూ.800, నాగార్జున రూ.3200 ఇచ్చేసి వచ్చేశారు. బాధితులు గురువారం ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేసి, రిమాండుకు పంపారు.

కార్డియాక్ వార్డు పునఃప్రారంభించండి

మాజీ ఎంపీ చింతా మోహన్

ఈనాడు డిజిటల్, తిరుపతి: రుయాలో కార్డియాక్ వార్డును పునఃప్రారంభించి వైద్యసేవలు అందించాలని మాజీ ఎంపీ చింతామోహన్ గురువారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబుకు లేఖ రాశారు. నిత్యం గుండె జబ్బులతో వందలమంది మరణిస్తున్నారని, 60 ఏళ్ల కిందట రుయా నిర్మాణానికి మొరార్జీ దేశాయ్ పునాది రాయి వేశారని, తాను ఇదే కళాశాల విద్యార్థి అని లేఖలో తెలిపారు. జిల్లాలో ఉన్న ఏకైక జనరల్ ఆసుపత్రి రుయానే కాబట్టి ఇక్కడికొచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు గుండె సంబంధిత వైద్యసేవలు అందుబాటులోకి తేవాలని ఆయన అందులో పేర్కొన్నారు.

● నేటి నుంచి అమలుకు నగరపాలిక సన్నాహాలు

రాత్రి చెత్త రాత్రే తరలింపు



తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి వాణిజ్య నగరం అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. భారీ వాణిజ్య సముదాయాల నుంచి చిన్నపాటి దుకాణాలు, వీధి విక్రయదారులు నగరంలోని ప్రతి సందులో లావాదేవీలు సాగిస్తుంటారు. నగరంలోని వాణిజ్య ప్రాంతాలు, సముదాయాల్లో పెద్ద ఎత్తున చెత్త ఉత్పత్తి అవుతుంటుంది. ఈ ప్రాంతాల్లో ఎక్కువగా చెత్త దిబ్బలు దర్శనమిస్తుంటాయి. తిరుపతి నగరంలో నిత్యం 250 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా.. అందులో 70 మెట్రిక్ టన్నుల వరకు వాణిజ్య ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్నట్లు అంచనా. వీరంతా దుకాణాలు మూసే సమయంలో, మూసిన తరువాత దుకాణాల్లోని చెత్తను రోడ్లపై ఎక్కడపడితే అక్కడ పారబోసి వెళ్లడం సంప్రదాయంగా సాగుతోంది. ముఖ్యంగా చిరువ్యాపారులు టన్నుల కొద్దీ వ్యర్థాల్ని కాలువలు, మ్యాన్‌హోల్స్ బహిరంగ ప్రదేశాల్లో వదిలించుకుని వెళ్తుంటారు. రాత్రివేళల్లో జరుగుతున్న ఈ తతంగాన్ని నియంత్రించడం సవాలుగా మారడంతో అధికారులు రాత్రిపూటే తరలించగలిగితే తిరుపతి నగర శుభ్రత కొలిక్కి వచ్చినట్లే అని భావించి 'నైట్ స్వీపింగ్' చర్యలు చేపట్టారు.

తెల్లవారక ముందే చెత్తదిబ్బలు మాయం

తిరుపతి నగరంలో 120 బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేసే ప్రాంతాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు శుభ్రం చేసినా రాత్రికి రాత్రి చెత్తదిబ్బలు వెలుస్తుంటాయి. టన్నుల కొద్దీ పేరుకుపోయిన చెత్తదిబ్బల్ని రాత్రికి రాత్రి తరలించడం ద్వారా నగర శుభ్రత మెరుగుపడుతుందని భావించిన నగరపాలిక కమిషనర్ ఎన్.మౌర్య నైట్ స్వీపింగ్‌కు కార్యచరణ రూపొందించారు. అందుకోసం నగరపాలికకు చెందిన 30 మంది కార్మికుల్ని, పనుల పర్యవేక్షణకు నలుగురు ఇన్‌స్పెక్టర్లను కేటాయించారు. వీరంతా రాత్రి 9 గంటల నుంచి తెల్లవారుజామున 4గంటల వరకు విధులు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. తెల్లవారుజామున 5 గంటలకు సాధారణ శుభ్రతకు కార్మికులు మస్టర్ కేంద్రాలకు చేరుకుంటారు. తద్వారా తిరుపతి నగరంలోని ప్రధాన రహదారులు, వాణిజ్య ప్రాంతాల్లో తెల్లవారక ముందే చెత్తదిబ్బలు లేకుండా చేయగలుగుతామని అధికారులు ఆలోచిస్తున్నారు.

60 మెట్రిక్ టన్నుల తరలింపునకు అవకాశం

తిరుపతిలో గత ప్రభుత్వ హయాంలో నైట్‌స్వీపింగ్ ప్రతిపాదన అమలు చేసి విఫలం అయ్యారు. నైట్ స్వీపింగ్ పేరుతో ఓ ప్రైవేటు సంస్థకు రూ.లక్షలు నిధులు అప్పగించి పనులు చేపట్టారు. నిధులు వృథా కావడం తప్ప ప్రైవేటు సంస్థ ఆశించిన ఫలితాలు రాక చేతులెత్తేసింది. తాజాగా కమిషనర్ ఎన్.మౌర్య నగరపాలిక కార్మికుల సాకారంతోనే నైట్ స్వీపింగ్ చేపట్టాలని నిర్ణయించారు. తిరుపతి నగరవ్యాప్తంగా ఉన్న 120కి పైగా బహిరంగ ప్రదేశాల్లో రాత్రిపూట వేసే చెత్తదిబ్బల్ని 6 కాంపాక్టర్లు, ట్రాక్టర్ల ద్వారా తరలించాలని ఆలోచిస్తున్నారు. తద్వారా నిత్యం 60 మెట్రిక్ టన్నుల వరకు వ్యర్థాలు రాత్రిపూట తరలించగలుగుతామని నగరపాలిక వైద్యాధికారి డా.యువ అన్వేష్ అంటున్నారు. నైట్‌స్వీపింగ్ అమలు సమయంలో లోటుపాట్లు అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ మౌర్య ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

కాలినడకన తిరుమల చేరుకున్న నందమూరి రామకృష్ణ



నందమూరి రామకృష్ణ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం నందమూరి రామకృష్ణ గురువారం కాలినడకన తిరుమల చేరుకున్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు ఎన్నిక కావాలని శ్రీవారిని కోరుకున్న ఆయన ఆ మొక్కు తీర్చుకునేందుకు అలిపిరి కాలినడక మార్గంలో తిరుమల వచ్చారు. స్థానిక జీఎన్‌సీ వద్ద ఆయనకు తెదేపా జాతీయ మీడియా సమన్వయకర్త శ్రీధర్‌వర్మ స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం శ్రీవారి అభిషేక సేవలో స్వామివారిని ఆయన దర్శించుకోనున్నారు.

గంగ సీఈగా మల్లికార్జునరెడ్డి



తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తెలుగుగంగ ప్రాజెక్టు సీఈగా మల్లికార్జున్‌రెడ్డి గురువారం నగరంలోని ఆశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కడపలో పనిచేస్తున్న ఆయన్ని ప్రభుత్వం తెలుగుగంగ ప్రాజెక్టు సీఈగా నియమించింది.

విద్యార్థులకు 'ఆంధ్రుల త్యాగాలు' పుస్తకాలు

పాకాల, న్యూస్‌టుడే: ఎస్వీయూ విశ్రాంత ఉపకులపతి, గానుగపెంటకు చెందిన కూతాటి వెంకటరెడ్డి రచించిన 'ఆంధ్రుల త్యాగాలు' పుస్తకాలను స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాలలో విద్యార్థులకు కానుకలుగా అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బేబీశ్వరరెడ్డి, రచయిత సోదరుడు వెంకటరామిరెడ్డి, విశ్రాంత ప్రిన్సిపల్ వెంకటరత్నంనాయుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు రాజేంద్రనాయుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు సుబ్రహ్మణ్యం, కళాశాల కమిటీ అధ్యక్షుడు ఆర్సీ ప్రసాద్ పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న ప్రిన్సిపల్, అతిథులు

జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక

తిరుపతి (క్రీడలు): జాతీయ స్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌కు ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. శ్రీకాళహస్తిలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా 68వ స్కూల్ గేమ్స్ అండర్- 17 రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. పోటీల్లో జిల్లా నుంచి 19 మంది బాలబాలికలు ప్రాతినిధ్యం వహించారు. రెండు పసిడి, ఐదు రజతం, ఆరు కాంస్య పతకాలు సాధించారు. రామ్‌చరణ్, మదన్‌లు నవంబరు 6 నుంచి జమ్మూ వేదికగా జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ జూడో శిక్షకుడు గోపి తెలిపారు.



పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

రాష్ట్రస్థాయి పోటీలకు..

యర్రావారిపాలెం: స్థానిక ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయినట్లు ప్రిన్సిపల్ టీటీ శ్రీదేవి తెలిపారు. ఎస్వీయూ క్యాంపస్ హైస్కూల్‌లో నిర్వహించిన స్కూల్‌గేమ్స్ అండర్-19 వాలీబాల్ పోటీల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు.. మాధవ్, తేజ, రాజేశ్వరి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు తెలిపారు.



మాధవ్, తేజ, రాజేశ్వరి

శ్రీసిటీలో తనిఖీ

శ్రీసిటీ(వరదయ్యపాలెం): విశ్రాంత ఐఏఎస్ అధికారి వసుధామిశ్రా నేతృత్వంలోని పారిశ్రామిక భద్రతా ప్రమాణాల ఉన్నతస్థాయి తనిఖీ బృందం మూడురోజుల శ్రీసిటీ పర్యటన గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా శ్రీసిటీలోని డైకిన్, దానియేలీ, కింబర్లీక్లార్క్, అల్‌స్టోమ్‌లలో విస్తృత తనిఖీలు నిర్వహించి భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. శ్రీసిటీలోని పరిశ్రమలలో అమలు చేస్తున్న పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీసిటీ ఎండీ రవీంద్రసన్నారెడ్డి వారికి శ్రీసిటీ ప్రగతిని, పర్యావరణ పరిరక్షణ చర్యలు వివరించారు.



మాట్లాడుతున్న వసుధామిశ్రా, చిత్రంలో ఎంఎం నాయక్ తదితరులు

అవినీతికి దూరంగా తితిదే సహకార ఎన్నికలు

తిరుపతి (బైరాగిపట్టెడ),న్యూస్‌టుడే: తితిదే సహకార బ్యాంకు ఉద్యోగుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును దేవస్థానం ఉద్యోగ సంఘాల నాయకులు కలిశారు. తితిదే ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడు సి.విజయ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకును వైకాపా ప్రభుత్వం అడ్డాగా మార్చుకొని అనేక అవకతవకలకు పాల్పడిందని, ఈ ప్రభుత్వం నిజాయితీ గల అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేతలు కుమార్, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో తితిదే ఉద్యోగులు

లిడ్‌క్యాప్ భూముల పరిరక్షణకు చర్యలు

తిరుచానూరు, న్యూస్‌టుడే: చైతన్యపురం వద్ద ఉన్న లిడ్‌క్యాప్ భూముల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చర్మకార సేవా సంఘం అధ్యక్షుడు పుల్లా రాజారావు డిమాండ్ చేశారు. గురువారం సంబంధిత భూములను సంఘం నాయకులు పరిశీలించారు. నాయకులు సుబ్బయ్యశర్మ, బల్లరాజారావు, సుధాకర్‌బాబు, వెంకటాచలం, రాంబాబు, కాటయ్య, మురళి, భాస్కర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి (బైరాగిపట్టెడ): గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది.

నాయీ బ్రాహ్మణులకు సీఎం బహుమానం

తిరుపతి(గాంధీరోడ్డు): ఆలయ పాలకమండళ్లలో నాయీ బ్రాహ్మణులకు స్థానం కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం గొప్ప బహుమానమని నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం తిరుపతి అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిచిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

పిల్లల హక్కులు.. న్యాయంపై చర్చాగోష్ఠి

తిరుపతి (బైరాగిపట్టెడ): ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ తిరుపతి స్థానిక విభాగం ఎస్వీ యూనివర్సిటీ, ఎకనామిక్స్ విభాగం సహకారంతో గురువారం 'రైట్స్ ఆఫ్ చిల్డ్రన్ అండ్ జస్టిస్'అనే అంశంపై ప్రొఫెసర్ రాయదుర్గం నారాయణ చర్చాగోష్ఠి నిర్వహించారు. ఐఐపీఏ తిరుపతి స్థానిక శాఖ వైస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఎ.సమతకమణి అధ్యక్షత వహించారు.

భారతీయ సంస్కృతికి ఆధారాలు ఆగమాలు

తిరుపతి (బైరాగిపట్టెడ): భారతీయ సంస్కృతికి ఆధారాలు ఆగమాలు, ఆగమ విధానం తిరుమల శ్రీ విఖానస ట్రస్ట్ కార్యదర్శి గంజాం ప్రభాకరాచార్యులు అన్నారు. తొమ్మిది రోజుల పాటు తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అర్చనం (వైఖానసం) అనే అంశంపై జరిగిన జాతీయ స్థాయి కార్యశాల ముగింపు సమావేశంలో ఆయన గురువారం ముఖ్యఅతిథిగా ప్రసంగించారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందని రాష్ట్ర పరిశ్రమల ఉన్నతస్థాయి భద్రతా కమిటీ ఛైర్‌పర్సన్ వసుధ మిశ్ర అన్నారు. గురువారం తిరుపతి కలెక్టరేట్‌లో తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లా కలెక్టర్లతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్రమలలో ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీలు నిర్వహించి ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాల దృష్ట్యా ఉండవలసిన చిన్నపాటి ప్రమాదాలకు అవకాశాలు లేకుండా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, అటవీశాఖ కార్యదర్శి ఎంఎంనాయక్, కలెక్టర్లు డా.వెంకటేశ్వర్, సుమిత్‌కుమార్, ఆనంద్, జేసీ శుభం భన్సల్, ఉన్నతాధికారులు శరవణన్, రోషిణి, ఉమామహేశ్వరావు, రాఘవన్, సునీల్‌కుమార్, ఈశ్వర్‌రెడ్డి, జెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించమంతే..!

సరకు రవాణా వాహనదారులు యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. సరకు రవాణా వాహనంలో శ్రీవారి దర్శనార్థం విచ్చేసి.. తిరుగు ప్రయాణంలో జాతీయ రహదారి తనపల్లి క్రాస్ వద్ద వెళ్తున్న భక్తులు వీరు. డబుల్ డెక్కర్‌ను తలపించేలా టెంపో వాహనంలో కిక్కిరిసి ప్రయాణిస్తూ కనిపించారు. ఘాట్ రోడ్లలో ఏదేని అనుకోని ఘటన జరిగితే ఎవరు బాధ్యులు.. నెలల చిన్నారులకు ఊయల సైతం ఏర్పాటు చేయడంపై విస్మయం వ్యక్తమైంది.



\- ఈనాడు, తిరుపతి

ఉద్యోగినులకు రక్షణ కల్పించాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: మహిళా ఉద్యోగులకు కార్యాలయాల్లో రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఏపీజేఏసీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. గురువారం కలెక్టర్ డా.వెంకటేశ్వర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. శివకుమార్‌రెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, సత్యనారాయణ, సంధ్యారాణి, పద్మజ తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఏపీ ఐకాస మహిళా విభాగం ప్రతినిధులు

ఎర్ర చందనం కేసులో ఐదేళ్ల జైలు

తిరుపతి (లీగల్): ఎర్రచందనం రాష్ట్ర స్థాయి ప్రత్యేక జిల్లా సెషన్సు కోర్టులో నిందితునికి ఐదేళ్ల జైలుశిక్ష, రూ.6లక్షల జరిమానా ప్రత్యేక అదనపు జిల్లా సెషన్సు జడ్జి ఎ.నరసింహమూర్తి గురువారం తీర్పు వెలువరించినట్లు కోర్టు ప్రత్యేక ఏపీపీ కె.నగేష్, కోర్టు లైజన్ అధికారులు జె.చంద్రశేఖర్‌రాజు, హరినాథరాజులు తెలిపారు. వైఎస్‌ఆర్ కడప జిల్లాలోని యర్రగుంట్లకు చెందిన మంగపట్నం వరప్రసాద్‌ను 2019 డిసెంబరు 8న ప్రొద్దుటూరు రేంజ్ పరిధిలో 60 కేజీల ఎర్రచందనం దుంగలతో అటవీ అధికారులు పట్టుకున్నారు. కేసు సాక్ష్యాధారాలతో రుజువు కావడంతో న్యాయమూర్తి జైలుశిక్ష, జరిమానా విధించారు.

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతు ధర)	126
రిటైల్	148
లేయర్	115
బ్రాయిలర్స్	212
బ్రాయిలర్స్ స్కిన్ లెస్	244
లేయర్ మాంసం	195

దొంగకు ప్రయాణికుల దేహశుద్ధి

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: విశాఖపట్నం నుంచి కడప మీదుగా నడిచే తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో ఓ దొంగ చోరీకి యత్నించారు. గురువారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో ఏర్పేడు సమీపంలో రైలులోని మరుగుదొడ్డిలో దాక్కోవడాన్ని ప్రయాణికులు గుర్తించారు. బయటకు రప్పించి ఆరాతీసిన ప్రయాణికులు అతనికి దేహశుద్ధి చేశారు. అనంతరం మరుగుదొడ్డిలోనే ఉంచి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైలు తిరుపతికి చేరుకోగానే పోలీసులు దొంగను అదుపులోకి తీసుకున్నారు. దొంగను చితకబాదే వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దొంగ వద్ద ఎలాంటి సొత్తు లభించకపోవడంతో వదిలేసినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే ఓ మహిళ మెడలోని బంగారు తాడు, టీసీ ట్యాబ్, పలువురి ఫోన్లు, ఏటీఎం కార్డులు అపహరణకు గురైనట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

గంజాయి స్వాధీనం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి జైహింద్ పురానికి సమీపంలో స్వర్ణముఖి నది పాత వంతెన వద్ద ఇద్దరు వ్యక్తులు 12 కిలోల గంజాయిని విక్రయించేందుకు తీసుకురాగా పోలీసులు గురువారం పట్టుకున్నారు. నిందితులు ఒడిశాలోని గజపతి జిల్లాకు చెందిన రంజన్‌కుమార్ కరోడో, ఎస్‌ఆర్‌పురం మండలానికి చెందిన బాబుగా గుర్తించామని రెండో పట్టణ సీఐ వెంకటేశులు తెలిపారు. **పాకాల:** స్థానిక రైల్వే కూడలిలో తమిళనాడుకు చెందిన శరవణ శంకర్ నుంచి పాకాల పోలీసులు రూ.72 వేల విలువైన ఆరు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నం నుంచి చెన్నైకి తీసుకెళ్తున్నట్లు నిందితుడు చెప్పాడని సీఐ మద్దయ్యాచారి తెలిపారు.

మద్యం మత్తులో ఎస్సైపై దురుసు ప్రవర్తన

భాకరాపేట, న్యూస్‌టుడే: భాకరాపేట హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్‌ను వీఆర్‌కు పంపుతూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. భాకరాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి బీటు విధులకు హాజరయ్యారు. మద్యం మత్తులో ఉన్న ఆయన బీటును తనిఖీ చేసేందుకు వెళ్లిన ఎస్సైపై దురుసుగా ప్రవర్తించడంతో ఆయన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం ఆయనను వీఆర్‌కు పంపుతూ ఆదేశాలు జారీ చేశారు.

రేపటి నుంచి స్కూల్‌గేమ్స్ ఎంపిక పోటీలు

తిరుపతి (క్రీడలు): ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్- 19 స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎస్.జయరామయ్య తెలిపారు. 26న తిరుపతి బాలాజీకాలనీలోని శ్రీవిశ్వేశ్వర యోగా సర్చ్ ఇన్‌స్టిట్యూట్ వేదికగా యోగాసన పోటీలు, 27న రేణిగుంట జడ్పీ బాలికల పాఠశాలలో సాఫ్ట్ టెన్నిస్, స్క్వాష్, ఉషు, తిరుపతి శ్రీశ్రీనివాస క్రీడా సముదాయంలో క్రికెట్ పోటీలు, 30న చిత్తూరు డీఎస్‌ఏ స్టేడియంలో ఖోఖో, రోప్ స్కిప్పింగ్, ఫెన్సింగ్ పోటీలు జరుగుతాయన్నారు.

'ఎల్.వి. పవర్‌లూమ్స్ ధ్వంసంపై చర్యలు తీసుకోవాలి'

తిరుపతి(భవానీనగర్): గాంధీపురం పంచాయతీ శ్రీనగర్ కాలనీ పరిధిలో ఎల్.వి. పవర్ లూమ్స్ అద్దెప్రాతిపదికన నిర్వహిస్తున్నామని, అద్దె చెల్లింపుల్లో తలెత్తిన వివాదంతో కోర్టును ఆశ్రయించామని, కోర్టులో ఉండగానే దౌర్జన్యంగా వ్యవహరించి పోలీసుల సాక్షిగా పవర్ లూమ్స్‌ను ధ్వంసం చేశారని లీజుదారు యశోద వాపోయారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. నిందితులపై చర్యలు తీసుకుని ఆస్తి నష్టాన్ని ఇప్పించాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.